


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం శ్రీ సత్యసాయి

గురువారం, 29 జనవరి 2026

పేజీలు 17




పదవ తరగతి విద్యార్థులకు విమాన ప్రయాణం చేయించి, ప్రజల మన్ననలు పొందిన డిప్యూటీ డీఈవో



2026 సంవత్సరం జనవరి నెల చివరి రోజున డిప్యూటీ డీఈఓగా పదవి విరమణ చేయుచున్న పాటిల్ మల్లారెడ్డి గారిది విలక్షణ జీవనం, వారు ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన రోజు నుండి పదవి విరమణ వరకు ఏకబిగిన విధులు నిర్వర్తించి శభాష్ అనిపించుకున్న వ్యక్తి, ఉపాధ్యాయ వృత్తి నుండి అంచెలంచెలుగా పదోన్నతి పొందుతూ...



## ఆదర్శ వ్యక్తిత్వం..

# దీటైన వృత్తి నైపుణ్యం

## డిప్యూటీ డీఈవో మల్లారెడ్డి సొంతం



04 పేజీలో

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఉప విద్యాశాఖ అధికారిగా వరకు ఏ స్థాయిలోనైనా తనదైన ముద్ర చూపిన ఆదర్శ ఉద్యోగి, ఏ ఉద్యోగైన మల్లారెడ్డి వలె అచ్చమైన, నూటికి నూరు శాతం విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చిన యేడల అన్ని ప్రభుత్వ సంస్థలు ప్రజల శ్రేయస్సుకు పాటుపడడంలో ముందు ఉంటాయన్నడంలో అతిశయోక్తి ఉండదు. వారి జీవన విధానం, ఉద్యోగ ధర్మం, ఋజు ప్రవర్తన, నిష్కళంక విధినిర్వహణ, అవినీతి రహిత నిబద్ధత ఏ ఉద్యోగి కైన ఆదర్శప్రాయులే. సాదాసీదా వేషధారణతో నిరాడంబరత,



### పీఏబిఆర్ కుడి కాలువ నుంచి

# నిర్దేశిత చెరువులకు నీరు అందించాలి

**అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశం**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : పీఏబిఆర్ కుడి కాలువ ద్వారా రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరందించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోనీ తన క్యాంప్ కార్యాలయంలో ఆమె పీఏబిఆర్ ఎస్ఈ, ఏఈలతో సమావేశం నిర్వహించారు. పీఏబిఆర్ కుడికాలువకు ఇప్పటికే నీరు వదిలినప్పటికీ అనుకున్నంత వేగంగా నీరు రాకపోవడంపై ఆరా తీశారు. అధికారులు చివరి చెరువు నుంచి నీరు అందిస్తున్నట్టు ఎమ్మెల్యే సునీతకు వివరించారు. ప్రస్తుతం నీటి పరిమాణం పెంచాలని.. కింద చెరువులకు ఇస్తూనే రాప్తాడు పరిధిలోని అన్ని చెరువులకు నీరందించాలన్నారు.

మిగతా 3లో




### రైల్వే యాజమాన్యం దృష్టికి

# వినియోగదారుల సమస్యలు..

**సానుకూలంగా స్పందించిన రైల్వే యాజమాన్యం...**

గుంతకల్లు రైల్వే,మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో నెలకొన్న రైల్వే వినియోగదారుల సమస్యలపై రైల్వే యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. స్థానిక డి ఆర్ ఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన 157వ. డివిజనల్ రైల్వే వినియోగదారుల సమావేశం డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా అధ్యక్షతన జరిగింది.సుహృద్భావ వాతావరణంలో జరిగిన ఈసమావేశంలో పాల్గొన్న డి ఆర్ యు సి సి సభ్యులు తమతమ ప్రాంతానికి చెందిన సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఈసమావేశంలో తమతమ ప్రాంతాలలో ఆర్ఓబి, ఆర్యుబి ల నిర్మాణాలను చేపట్టాలని, రైళ్ళకు హాల్టింగులు/ స్టాంపింగ్ సదుపాయాన్ని కల్పించాలని కోరారు.కోవిడ్-19 సమయంలో రద్దు చేసిన బెంగళూరు కంటోన్మెంట్-విజయవాడ-బెంగళూరు కంటోన్మెంట్ మధ్య తిరిగే నంబర్ 56503/04 రైలు సర్వీసులను తక్షణం పునరుద్ధరించాలని,గుంతకల్లులో మూసివేసిన రైల్వే ఉత్తర-దక్షిణ ప్రాంతాల వారధిగా ఉన్న మోహిదినాబాద్ పాదచారుల వంతెన (ఎఫ్ఓబి) ను తెరిపించి ప్రయాణీకులు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలని కోరారు. హనుమాన్ సర్కిల్ స్టేషన్‌లో ఎఫ్ఓబి ని ఏర్పాటు

మిగతా 2లో



### సాదాసీదాగా

# మున్సిపల్ సాధారణ సమావేశం

**ప్రస్తావనకు రాని టేబుల్ అజెండా**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప అధ్యక్షతన బుధవారం జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశం సాదాసీదాగా జరిగింది. ఉదయం 11 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం 12.05 గంటలకు ప్రారంభం అయింది. 12.45 గంటలకు ముగిసింది. అజెండాలోని 9 అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. వీధి కుక్కల కుటుంబనియంత్రణ, సులభ్ కాంప్లెక్స్, చెత్త సేకరణకు కావాల్సిన ఆటోల కొనుగోలు, టిడ్కో ఇళ్ల గురించి సభ్యు లు చర్చించారు. ముఖ్యంగా సులభ్ కాంప్లెక్స్ నిర్మాణాలపై ప్రదర్శిస్తున్న జాప్యం పై కౌన్సిల్ సభ్యులు బండి అజయ్, పొరాళు గోవింద రాజులు ప్రశ్నించారు. టెక్నికల్ మంజూరు కోసం సంబంధిత కార్యాలయంలో తగిన సిబ్బంది లేకపోవడంతో జాప్యం జరిగినట్లు డీఈ పొరాళు సురేష్ సమాధానం ఇచ్చారు. టిడ్కో ఇళ్లు కూడా మార్చి నుండి మే నెల లోపల ఫేజ్ 2 లో ప్రారంభం చేస్తామని మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి తెలిపారు. అయితే రాజీవ్ గాంధీ కాలనీ సమీపంలో ఉన్న నేషనల్ హైవే పక్కన సర్వే నెంబర్ 280-1బి3 లో ఉన్న 3.37 ఎకరాల భూమిలో టీడీపీ కార్యాలయ నిర్మాణం కోసం 30 సెంట్లు కేటాయించాలని సిద్ధం చేసిన అత్యవసర సమావేశం అజెండా సమావేశంలో చర్చకు రాలేదు. 27వ తేదీ రాత్రి కౌన్సిల్ సభ్యులకు అత్యవసర సమావేశ అజెండా మాత్రం

మిగతా 2లో




### ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి

# ఓర్వలేక విమర్శలా?

**తలారి రంగయ్య నీ ఇన్చార్జి పదవి కాపాడుకో - పాల బండ్ల శ్రీరాములు**

**వైసీపీ ఇన్చార్జి పదవి కోసం మూడు ముక్కలాటాడుతున్న నాయకులు - కన్వీనర్ వెంకటేశులు**

**బీటీపీ పనులకు నిధులు ఇవ్వకుండా పని ఎలా చేస్తారు - వైపి రమేష్**

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే సురేంద్ర బాబా అభివృద్ధి చేస్తుంటే చూసి ఓరువలేక మాజీ ఎంపీ తలారి రంగయ్య, వైసీపీ నాయకులు, ఎమ్మెల్యే పై విమర్శలు చేయడం తగదని రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ వైపి రమేష్ కన్వీనర్లు పాల బండ్ల శ్రీరాములు, గోళ్ళ వెంకటేశులు, శివన్న ప్రజా వేదికలో విలేకరుల సమావేశంలో వారు మండపడ్డారు. వైసిపి పార్టీ కళ్యాణదుర్గం ఇన్చార్జి పదవి కాపాడుకోవడానికి జిల్లా నాయకులను పిలిపించి వారి ముందు మా ఎమ్మెల్యే పై తప్పుడు విమర్శలు చేసి, ఇంచార్జ్ పదవిని కాపాడుకోవడమే ముఖ్యంగా తలారి రంగయ్య ఎమ్మెల్యే పై విమర్శించడం సరికాదన్నారు. కళ్యాణ్ దుర్గం వైసిపి ఇన్చార్జి పదవి కోసం ముగ్గురు నాయకులు మూడు ముక్కలాటాడుతున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనిస్తున్నారని

మిగతా 2లో

## నలంద జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కేంద్రంలోని నలంద జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రత మిషన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని డీఎస్పీ శ్రీనివాసరావు, త్రీ టౌన్ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్, ట్రాఫిక్ సీఐ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగంతో డ్రైవింగ్ చేయడం ప్రాణాపాయాలకు దారితీస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలను అవగాహన చేసుకొని, వాటిని తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు కూడా తెలియజేయాలని అతను కోరారు. రోడ్డు భద్రత పాటిస్తే అనేక ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు

### రహదారి భద్రత నియమాలపై వాహన చోదకులకు అవగాహన



ఉరవకొండ, మేజర్ న్యూస్ : నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఉరవకొండ ఎస్సై జనార్ధన్ నాయుడు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ శివారు అనంతపురం బళ్లారి జాతీయ రహదారి కె కె పెట్రోల్ బంక్ వద్ద ఎస్సై జనార్ధన్ నాయుడు వాహన చోదకులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఎస్సై జనార్ధన్ నాయుడు మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరిస్తే ప్రాణాలకు రక్షణగా ఉంటుందని తెలిపారు. ఆటో డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం తమ బాధ్యతగా గుర్తించాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో తరలించరాదని డ్రైవర్లకు సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాలు నడిపే సమయంలో సీటు బెల్టు ధరించాలని అవగాహన కల్పించారు. ఎక్కడైనా ప్రమాదాలు చోటు చేసుకుంటే తక్షణమే అత్యవసర సేవలకు సమాచారం అందజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## గోబీ సెంటర్ నిర్వాహకుడిపై దాడి

**యువతికి 14 రోజుల రిమాండ్!!**

**అనంతపురంలో గోబీ సెంటర్ వద్ద ఘర్షణ,నాన్ బెయిలబుల్ కేసులు నమోదు!! సోషల్ మీడియా పోస్టుతో రగడ,**

**చాకలి హరి కుటుంబంపై దాడి!! వన్ టౌన్ పోలీసుల కఠిన చర్య, గీతాంజలి అరెస్ట్, గతంలోనూ పలు ఫిర్యాదులు... యువతిపై మరో కేసు**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని వెంకటేశ్వర థియేటర్ సమీపంలో గోబీ సెంటర్ నిర్వహిస్తున్న చాకలి హరిపై దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి గీతాంజలి అనే యువతిపై వన్ టౌన్ పోలీసులు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి, కోర్టులో హాజరుపరచగా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. వివరాల్లోకి వెళితే...సోషల్ మీడియాలో గతంలో హరి చేసిన కొన్ని పోస్టులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన గీతాంజలి, హరిని దుర్భాషలాడడమే కాకుండా అతడి తల్లిపై కూడా అసభ్య పదజాలంతో దూషిస్తూ తీవ్రంగా దాడి చేసినట్లు బాధితులు,పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనలో హరిని, అతడి తల్లిని తీవ్రంగా కొట్టడంతో పాటు మొబైల్ ఫోన్‌ను కూడా తీసుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో హరి ఫిర్యాదు నమోదు చేయగా, కేసు దర్యాప్తు చేపట్టారు. వన్ టౌన్ సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో విచారణ జరిపిన పోలీసులు, గీతాంజలి గతంలోనూ పలు వివాదాలు, ఫిర్యాదుల్లో ఉన్నట్లు గుర్తించారు. దీనిని తీవ్రంగా పరిగణించిన పోలీసులు, గీతాంజలిపై నాన్ వెలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు. నిన్న గీతాంజలిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించడంతో ఆమెను జిల్లా జైలుకు తరలించారు. ఈ ఘటన అనంతపురం నగరంలో చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియా పోస్టులు హింసకు దారి తీయడం సరికాదని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

### రైల్వే యాజమాన్యం దృష్టికి

# వినియోగదారుల సమస్యలు..

(మొదటి పేజీ తరువాయి)

చేయడంతో పాటు, లైటింగ్ సౌకర్యాన్ని కల్పించాలని, వాణిజ్య పరంగా రెండవ ముంబైగా ప్రసిద్ధిగాంచిన ఆదోని స్టేషన్ లో బెంగళూరు యశ్వంతపూర్–కాలబుర్గీ(గుల్బర్గా)–బెంగళూరు యశ్వంతపూర్ మధ్య తిరుగుతున్న నంబర్ 22232/31 వందే భారత్ ఎక్స్ ప్రెస్ ను ఆపాలని, డివిజన్ పరిధిలో వినియోగదారులు ఇబ్బందులు పడకుండా అమృత్ భారత్ స్టేషన్ పనులను త్వరితగతిన పూర్తిచేసి అందుబాటు లోకి తీసుకోరావాలని కోరారు. గుంతకల్లు రైల్వే డివిజన్ వ్యాప్తంగా మొత్తం 21 డి ఆర్ యు సి సి సభ్యులు ఉండగా, బుధవారం జరిగిన సమావేశానికి కేవలం 15 మంది సభ్యులు మాత్రమే హాజరుకావడం గమనార్హం. అంతకుముందు డి ఆర్ యు సి సి కార్యదర్శి మనోజ్ సమావేశం ప్రాధాన్యతను సమావేశానికి వివరించారు. అనంతరం డి ఆర్ ఎం సిఎస్ గుప్తా రైల్వే డివిజన్ పనితీరును సభ్యులకు వివరించారు. డివిజన్ ఆదాయాలు గణనీయంగా పెరిగినట్లు ఆయన వెల్లడించారు. డివిజన్ ఆదాయం మొత్తంగా 11.30 శాతం పెరుగగా, ఇందులో కేవలం సరుకు రవాణా ద్వారా 15.69 శాతం మేర వృద్ధి నమోదు చేసిందని తెలిపారు. అలాగే అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద స్టేషన్ల అభివృద్ధి పనులు, అండర్ పాస్ వంతెనల నిర్మాణం,లెవల్ క్రాసింగ్ గేట్ల తొలగింపు వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనులపై సమావేశంలో చర్చించారు.ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు రైళ్లు, కొత్త హాల్టులు, స్టేషన్లలో వసతుల మెరుగుదల అంశాలపై కమిటీ సభ్యులు కీలక సూచనలు చేశారు. రైల్వే యాజమాన్యానికి,డి ఆర్ యు సి సి సభ్యుల మధ్య నిర్మాణాత్మక చర్చల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఇలాంటి సంప్రదింపుల సమావేశాలు క్రమంతప్పకుండా నిర్వహిస్తామని ఆయన అన్నారు. సమావేశంలో సీనియర్ డిసిఎం మనోజ్, సీనియర్ డి ఓ ఎం డాక్టర్. శ్రావణ్ కుమార్ ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలా?

▸▸ మొదటి పేజీ తరువాయి

వారు గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో బీటీపీ పనులకు నిధులు ఇవ్వకుండా కాంట్రాక్టర్లను పనిచేయమంటే ఎలా చేస్తారని , ఆ విషయం మాజీ ఎంపీ తలారి రంగయ్య గ్రహించాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే సురేంద్రబాబు బాటలు వేస్తుంటే, విమర్శించడం ఎంతవరకు సమంజసం అన్నాడు. ఎమ్మెల్యే బీటీపీ పనులను పూర్తిచేసి 114 చెరువులకు కృష్ణా జలాలు నీరు అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పని చేస్తున్నారని, ఈ విషయాన్ని వైసిపి నాయకులు గ్రహించాలన్నారు. మీ తాత ముత్తాతల నుండి మా ఎమ్మెల్యే ఆగర్భ శ్రీమంతుడే ఆ విషయం మాజీ ఎంపీ గమనించాలన్నారు. గత మంత్రి ఎన్నికల ప్రచారంలో బీటీపీ పనులు పూర్తి చేసి గ్రామాలకు నిరంధిస్తాం అన్న మాట నిజం కాదా అంటూ హెద్దేవా చేశారు. బిటిపి జీవోను తెచ్చామని కంబదూర్ నుంచి కళ్యాణ్ దుర్గం వరకు ర్యాలీ వచ్చినప్పుడు మీరు ఎక్కడున్నారని ఘాటు విమర్శలు చేశారు గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్కు నిధులు ఇవ్వకుండా పనులు పూర్తి చేయమంటే ఎలా చేస్తారో మాజీ ఎంపీ కి తెలియదా అంటూ విమర్శలు చేశారు. నిధులు విడుదల చేయకుండా గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్ పై విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం మాజీ సీఎం తెలివి తక్కువ వల్లే గ్రీన్ ట్రిబనల్ వారికి అప్పగించారని ఆ విషయాన్ని మాజీ ఎంపీ గ్రహించాలన్నారు. రైల్వే లైన్ మంజూరు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన తెలుగుదేశం ఆయాంలోని పూర్తి చేశామని ధీమా వ్యక్తం చేశారు. అధికారం చేపట్టి 18 నెలల్లో నియోజకవర్గం ఏమీ అభివృద్ధి చేశారు చర్చకు మాజీ ఎంపీ రావాలని టిడిపి నాయకులు సవాలు విసిరారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు విమర్శలు ఆపి, అభివృద్ధికి సహకరించాలని వైసీపీ నాయకులకు హితవు పలికారు.

## సాదాసీదాగా మున్సిపల్ సాధారణ సమావేశం

▸▸ మొదటి పేజీ తరువాయి

అందజేశారు. అయితే టేబుల్ అజెండా మున్సిపల్ సమావేశంలో ప్రస్తావనకు రాకుండా నిలిపివేశారు. ఈ అంశంపై మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప మున్సిపల్ సమావేశం అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ పూర్తి స్థాయిలో అవగాహన లేక టేబిల్ అజెండా పై సంతకం పెట్టిన మాట వాస్తవమేనన్నారు. అయితే మా సభ్యులు అందరూ బుధవారం ఉదయం సమావేశానికి ముందు చర్చించగా మా సభ్యులు అజెండాను తిరస్కరించడంతో సమావేశంలో ప్రవేశపెట్టలేదని సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు హాజరయ్యారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ ను పరిశీలించి, రికార్డుల తనిఖీ



యాడికి, మేజర్ న్యూస్ : జిల్లా మలేరియా అధికారి డి ఓబుల్ ఆదేశాల ప్రకారము రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరాజన్ మరియు డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో బుధవారం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ ను పరిశీలించి రికార్డు తనిఖీ చేయడం జరిగినది. ల్యాబ్ టెక్నీషియన్ సాయిలతకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రముకు జ్వరం అని వచ్చిన ప్రతి ఒక్కరికి డెంగ్యు, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గునియా మొదలగు రక్త పరీక్షలను నిర్వహించవలెనని తెలియజేయడం జరిగింది. ఫీల్డ్ లో ఆరోగ్య కార్యకర్తలు తీసిన రక్త పూతలను తప్పక పరీక్షించాలని తెలియజేయడం జరిగింది. చందన సచివాలయం నందు ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే తనిఖీ చేయడం జరిగినది. అక్కడికి వచ్చిన ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి వివరించడం జరిగినది. అలాగే ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే తప్పక పాటించాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎం ఎల్ ఎచ్ పి కవిత, మేల్ అసిస్టెంట్ మైముద్దీన్, ఆశ కార్యకర్త నాగలక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు.

## క్యాంపస్ ఇంటర్వ్యూలలో జేఎన్టీయూఏ విద్యార్థులు ఎంపిక..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం సి ఈ ఏ కళాశాల ప్రాంగణ నియామకాలు 2025 డిసెంబరు 2026జనవరి నెలలో టిసిఎస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు నిర్వ హించిన క్యాంపస్ రిక్రూట్ మెంటు డ్రైవ్ లో మొత్తం 39 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరిలో 35 మంది విద్యార్థులు నింజా హైరింగ్ ఎంపికయ్యారు. వీరికి 3.6 వేతనముగా, 04 మంది విద్యార్థులు డిజిటల్ హిరింగ్ ఎంపిక అయినారు. వీరికి 7.02 వేతనముగా టిసిఎస్ వారు ప్రకటించారు. ఇంతకు మునుపు ఎల్ అండ్ టి ప్రైవేట్ లిమిటెడ్ వారు నిర్వహించిన ఇంటర్వ్యూలలో 13 మంది విద్యార్థులు ఉద్యోగాల కు ఎంపిక చేశారు. జనవరి నెలలలో జరిగిన ఇంటర్వ్యూస్ మరో 2 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశం కల్పించారు వీరికి 6.7 వేతనముగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య హెచ్. సుదర్శనరావు, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య ఉపకులపతి ఓఎస్డి ఆచార్య దేవన్న, ఆచార్య ఎస్. వసుంధర, ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య బి. దిలీప్ కుమార్ విద్యార్థులను అభినందించారని కళాశాల ప్రాంగణ నియామకాల అధికారి డాక్టర్ జే. శ్రీనివాసులు తెలిపారు.

## కేఎస్ఆర్ పాఠశాలను సందర్శించిన డీఈవో

### పదవ తరగతి వందరోజుల కార్యక్రమం పై పర్యవేక్షణ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం కేఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు సందర్శించారు. పదవ తరగతి లో మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వందరోజుల కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. పటిష్టమైన ప్రణాళికతో పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలని విద్యార్థినీలకు డీఈఓ సూచించారు.

# ఆంధ్ర అన్నదాత దెబ్బకు చెల్లకేరి మార్కెట్ అబ్బా !

**-అత్యధిక ధర పలికిన వేరుశనగ ధర.**

**-క్వింటాల్ 12,810... రూపాయలు**

**-మార్కెట్ యాడ్ ఓనర్లు రైతులకు బేష్ని ఘనంగా సన్మానం.**

**-ఇలాంటి ధర చెల్లకేరి మార్కెట్ చరిత్రలనే లేదున్న రైతులు, మార్కెట్ ఓనర్లు.**



శెట్టూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలో ని చెర్లోపల్లి గ్రామానికి చెందిన రైతులు నాగభూషణ, గౌడదిమ్మనపల్లి ,మంజన్న, హరిజన, పెన్నప్ప వేరుశనగ పంటను ఆర్నిసల శ్రమించి పంట సాగు చేశారు. వీరి కష్టా ఫలానికి ప్రతిఫలంగా వేరుశనగ పంట మంచి దిగుబడి సాధించారు. తద్వారా అంటే నా వేరుశనగ పంట కష్టాలను కర్ణాటక రాష్ట్రంలో మార్కెట్కు విక్రయించడానికి తరలించారు. ఈ నేపథ్యంలో ఆంధ్ర బార్డర్ కర్ణాటకలోని చలకేర వేరుశెనగ మార్కెట్ యాడ్ లో ఆంధ్ర రైతుల పండించిన పంటకు మనం ఇన్ని రోజులు రైతుల పండించిన పంట గిట్టబాటు ధరలని అనేక పోరాటాలు ప్రస్తుతం రైతు పండించిన పంట మార్కెట్లో గిట్టుబాటు ధర లభించడం పట్ల అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు. తద్వారా బుధవారం చల్లకిర మార్కెట్లో పంట ధర రూ. 12,810లు పలికింది. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ ఓనర్లు రంగస్వామి ఈరన్నలు రైతులను ఘనంగా సన్మానించారు.

## పతకం సాధించిన కేటీఎస్ ఎన్సిసి క్యాడేట్లు



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్సిసి క్యాడేట్లు మొట్టమొదట సారిగా అమరావతిలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల ప్యారేడ్ నందు మెరిశారనీ కళాశాల ప్రిన్సిపాల్ డా“ యస్. శ్రీనివాసులు ఆనందం వ్యక్తం చేసారు. పది రోజులపాటు అమరావతిలో జరిగిన లోకల్ రిపబ్లిక్ డే క్యాంపునందు, ద్వితీయ సంవత్సరం ఫిజిక్స్ చదువుతున్న లీలావతి, ఆసియా భాను, సుప్రియలు పాల్గొని కళాశాలకు తిరిగి వచ్చిన సందర్భంగా కళాశాల ఎన్సిసి సీటిఓ మరియు అధ్యాపక బృందం క్యాడేట్లను హర్షాతిరేకములమధ్య అభినందించారు. ఈ సందర్భంగా ఎన్సిసి సిటీవో కిరణ్ జక్కల మాట్లాడుతూ క్యాంపులో రాష్ట్రవ్యాప్తంనుంచి వచ్చిన 60 మంది అమ్మాయిల్లో కళాశాల నుంచి ఈ ముగ్గురు అమ్మాయిలు ప్రాతినిధ్యం వహించడం గొప్ప విషయం అని అన్నారు. 60 మంది అమ్మాయిలు సంయుక్తంగా సొంతం చేసుకున్న లోకల్ రిపబ్లిక్ డే క్యాంపు కప్ సాధనలో కే.టీ.ఎస్ కళాశాల ఎన్సిసి క్యాడేట్లు ఉండడం కళాశాలకు మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం దర్గా హోన్నూర్ గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం బుధవారం ఏర్పాటు చేశారు. ఉచిత నట్టల నివారణ వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వుల వైద్యాధికారి శివకుమార్, మాజీ సర్పంచ్ వై కేసప్ప, మాజీ ఎంపీటీసీ ఆనంద్, నాగరాజు, రఫీ, బసవరాజు, వన్నప్ప, యువ నాయకులు సంతోష్, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

## ‘నేటి దినపత్రిక సూర్య’ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ లోకేష్



కంబదూరు, మేజర్ న్యూస్ : నేటి దినపత్రిక సూర్య 2026 నూతన క్యాలెండర్ ను కంబదూర్ ఎస్సై లోకేష్ ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని కంబదూరు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ లోకేష్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లోకేష్ మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రజల పక్షాన, పార్టీలకు అతీతంగా సూర్య యాజమాన్యం పనిచేయడం గర్వకారణం అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు దృష్టికి తీసుకు వెళ్లేందుకు నేటి దినపత్రిక సూర్య వార్తల రూపంలో ప్రతి సమస్యను అధికార దృష్టికి చేరవేయడానికి నిత్యం పనిచేస్తుందని నేటి దినపత్రిక సూర్య పేపర్, సూర్య పాత్రికేయుల ను ఎస్ఐ లోకేష్ కొనియాడారు. జిల్లావ్యాప్తంగా ప్రతి వ్యవస్థ పై నిజాలను నిర్భయంగా రాస్తూ, అధికారుల దృష్టికి సమస్యలు చేరవేస్తూ, సమస్యలను పరిష్కరించేందుకు జిల్లావ్యాప్తంగా అధికారులు కూడా అంతే అంకితభావంతో పనిచేయడానికి సూర్య యాజమాన్యం తోడ్పడడం గర్వకారణమని ఎస్సైలోకేష్ నేటి దినపత్రిక సూర్య పత్రికను కొనియాడారు.

## పీఏబిఆర్ కుడి కాలవ నుంచి నిర్దేశిత చెరువులకు నీరు అందించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

రైతులు పంటలు వేసుకున్న చోట నష్టపోకుండా చూడాలన్నారు. జలాశయం వద్ద నుంచే వేగం పెంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ ఏడా ది ఎక్కడా రైతుల నుంచి నీరందలేదన్న ఫిర్యాదు రాకుండా చూడాలన్నారు. మహిళా సంఘాల రుణాల చెల్లింపుల్లో అక్రమాలపై దృష్టి సారించండి. ఇటీవల మహిళా సంఘాల సభ్యులు చెల్లిస్తున్న రుణాలను కొందరు బ్యాంకుల కు చెల్లించకుండా స్వప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని..ఇలాంటి వాటిపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో డిఆర్డిఏ ఏపీఓలతో సమావేశం నిర్వహించారు. ప్రధానంగా కొందరు కింది స్థాయిలో ఉన్న సిబ్బం ది మహిళా సంఘాలు చెల్లిస్తున్న రుణాలను బ్యాంకులకు జమ చేయకుండా అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇటీవల వీటిపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఏపీవోలు దీనిపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు సిబ్బంది ఈ విషయంలో దృష్టి సారించేలా చూడాలని ఆదేశించారు. అలాగే ఉన్నతి – ఏపీఎస్ఈ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రధాన మంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ యోజన వార్షిక ప్రణాళిక, లబ్దిదారుల ఎంపిక పై కూడా చర్చించారు. పథకం అమలులో మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం మండలం – 5, రాప్తాడు మండలం – 6, ఆత్మకూరు మండలం – 7 వరకు రుణాలు వచ్చే అవకాశం ఉందన్నారు. వీటి గురించి ఎస్.హెచ్.జి సభ్యులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## 30న ప్రజా దర్బార్‌లో పాల్గొంటున్న ఎమ్మెల్యే కాలవ

కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఈ నెల 30వ తేదీ శుక్రవారం రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ప్రజా దర్బార్ ఏర్పాటు చేశారని ఈ కార్యక్రమంలో అధికారులు హాజరుకావాలని ఎంపీడీవో విజయ్ సింహ రెడ్డి తెలిపారు. ప్రజా దర్బార్ కు అన్ని శాఖల అధికారులు మండలములోని సమస్య లు ఉన్న ప్రజలు అందరూ తప్పకుండా హాజరు కావలసిందిగా తెలిపారు. అధికారులు తప్పకుండా ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయము సమావేశ భవనం నందు హాజరుకావాలని ఎంపీడీవో విజయసింహారెడ్డి తెలిపారు.

## ఈ పంట నమోదు వేగవంతం చేయండి - ఏఓ మహేష్

**వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం**



కంబదూరు, మేజర్ న్యూస్ : మండలంలోని చెన్నంపల్లి కూరుకులపల్లి గ్రామాల యందు పంట నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి తనిఖీ చేసి పంట వేసిన ప్రతి రైతుని నమోదు చేయాలని మరియు ఇచ్చిన గడువులోపు పంట నమోదు పూర్తి చేయాలని రైతు సేవ కేంద్ర సిబ్బందిని ఆదేశించారు. అనంతరం చెన్నంపల్లి గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించి కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు తప్పనిసరిగా రైతు విశిష్ట సంఖ్య నమోదు (ఏపీ ఎఫ్ ఆర్) చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. రైతు విశిష్ట సంఖ్య ఆధారంగానే ప్రభుత్వ పథకాలు అందుతాయని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మల్లికార్జున, రైతు సేవా కేంద్ర సిబ్బంది అరవింద్ మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రాణం విలువైనదే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన సీఐ గణేష్



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : రోజు రోజుకు పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలకు చెక్కు పెట్టాలని సంకల్పంతో రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సు కళ్యాణ దుర్గం రూరల్ సీఐ గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా గోల్ల గ్రామం లో నిర్వహించారు. ఈ సదస్సులో వాహనదారులు, యువత, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ గణేష్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోవాలి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదు, వేగ నియంత్రణ, మొబైల్ వినియోగం నిషేధం, ట్రాఫిక్ నియమాలు పాటింపు, వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని సీఐ తెలియజేశారు. ప్రత్యేకంగా యువత గురించి మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది శిక్షల విషయం కాదు, ప్రాణాల రక్షణ అనే విషయాన్ని గుర్తు చేశారు. సదస్సు అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించి, ఫ్లెక్సీలు పాంప్లెట్ ల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంచారు. ఈ నియమాలు పాటిస్తే ప్రమాదాలు దూరం అన్న సందేశం తో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు ప్రజలు పాల్గొన్నారు.

## గోహిత సేవా సమితి ఆధ్వర్యంలో గోమాతకు అంత్యక్రియలు



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణం లోని ఎన్టీఆర్ సర్కిల్, రామస్వామి వీధి సమీపంలో ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవాలయం వద్ద ఒక గోమాత బుధవారం మృతి చెందింది. స్థానికులు ఈ విషయం శ్రీ గోహిత సేవా సమితి సభ్యులకు తెలియజేయడంతో వారు వెంటనే అక్కడికి చేరుకుని గోమాతకు శాస్త్రోక్తంగా అంత్యక్రియల ఏర్పాట్లు నిర్వహించారు. అనంతరం కసాపురం రోడ్డులో ఉన్న దత్తాత్రేయ స్వామి దేవాలయం వెనుక భాగంలో గోమాతకు సంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిల్డర్ వరప్రసాద్, జనసేన పురుషోత్తం, వాల్మీకి వంశీ, గోవిందు (టీ స్టాల్), కిరణ్ కుమార్ రెడ్డి(JCB), రామాంజనేయులు, ప్రతాప్, రాజశేఖర్, ప్రసాద్, చరణ్ తదితరులు పాల్గొని తమ సేవాభావాన్ని చాటుకున్నారు.

## రోడ్డు సేఫ్టీపై అవగాహన..



అనంతపురం కలెక్టరేట్, మేజర్ న్యూస్ : శివశంకర్ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని ఏటీఎస్ కేంద్రంలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్టీసీ అధికారులు రమేష్ బాబు నారాయణస్వామి సాయికుమార్ లు పాల్గొన్నారు. గత 30 సంవత్సరాలుగా ఒక్క ప్రమాదం కూడా లేకుండా సేవలందించిన దీర్ఘకాలిక మైలేజ్ కలిగిన సుమారు 20 మంది ఆర్టీసీ డ్రైవర్లకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారి అనుభవాలను ఇతర ఆర్టీసీ డ్రైవర్లకు తెలియజేశారు.

## మహారాష్ట్ర డిప్యూటి సీఎంకు అశ్రునివాళి తెలిపిన ఎమ్మెల్యే

**అజిత్ పవర్ మరణం బాధాకరం - ఎమ్మెల్యే**



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : మహారాష్ట్ర డిప్యూటిసీఎం అజిత్ పవర్ మరణం బాధాకరమని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్ర బాబు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో మహారాష్ట్ర డిప్యూటి సీఎం అజిత్ పవర్ విమానంలో వెళుతుండగా దురదృష్టవశాత్తు విమాన ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. డిప్యూటిసీఎం అజిత్ పవర్ కు ఎమ్మెల్యే సురేంద్రబాబు అశ్రునివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# శ్రీకృష్ణదేవరాయల నిర్మితం

# శ్రీ విప్లమల్లై లక్ష్మి నరసింహుని దేవాలయం

**భక్తుల పాలిట కొంగు బంగారం...**
**విప్రమల్లై లక్ష్మీనరసింహస్వామి**
**కోర్కెలు తీర్చే కోనేటి రాయుడు**



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజకవర్గం మల్లాపురం గ్రామపంచాయతీలో వెలసిన విప్లమలై లక్ష్మీ నరసింహ స్వామి భక్తుల పాలుట కొంగ బంగారం గా ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడుగా కోర్కెలు తీర్చే కోనేటి రాయుడు గా వేదజిల్లుతు పూజలు అందుకుంటున్నాడు . ఈ ఆలయాన్ని విజయనగర రాజు శ్రీకృష్ణదేవరాయలు నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. హంపిలో పరిపాలన సాగించేటప్పుడు కృష్ణదేవరాయలు సామ్రాజ విస్తరణలో భాగంగా పెనుగొండ సంస్థానానికి వచ్చిన సమయంలో అనంతపురం జిల్లాలో పలు వైష్ణవ ఆలయాలను నిర్మించారని చరిత్ర చెబుతోంది. ఆ సమయంలోనే మల్లాపురం గ్రామ సమీపంలో విప్లమలై లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని నిర్మించినట్లు ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు రామ్మూర్తి స్వామీజీ పేర్కొంటున్నారు. గతంలో ఆలయం పూర్తిగా అడవిలో ఉండడం వల్ల అభివృద్ధికి నోచుకోలేదు. దీంతో రాయదుర్గం పట్టణానికి చెందిన రామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి ఆలయ జీర్ణోదరణ పనులు చేపట్టారు. అదేవిధం గా ఆలయంలో స్వామివారి నూతన నవ నరసింహ స్వామి విగ్రహాలను ప్రతిష్టించారు. భక్తుల విరా ళాలతో జీర్ణోద్ధరణ పనులు వేగంగా జరిగాయి.



## ఈనెల 30 నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 30న శు క్రవారం శుభ్రభాత సేవ అదేవిధంగా ద్వజారోహణ కార్యక్ర మం, 31న శ్రీవారి కల్యాణం అనంతరం మాలదీక్ష ధారణ ఉచిత వివాహాలు కార్యక్రమాలు నిర్వహిస్తారు, ఫిబ్రవరి ఒకటవ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామన్నారు ఇందు లో భాగంగా అవ బృత స్నానము, వసంతో త్సవము, సయానోస్తవము కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు

ప్రతి సంవత్సరం శ్రావణమాస శనివారాలలో లక్ష్మీ నరసింహ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహి స్తారు. ఆలయంలో స్వామివారికి పాలకు సేవ గరుడ వాహనం ఉచిత అన్నదాన కార్యక్రమలను ఆలయ కమిటీ వారు నిర్వహిస్తారు. దీంతో పాటు సుబ్రహ్మణ్య షష్టి నరసింహుడు జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా కాలువ శ్రీనివాసులు ఎంపీగా ఉన్న సమయంలో ఆలయానికి విద్యుత్ సౌకర్యం మంత్రిగా ఉన్న సమయంలో తేరులాగుటకు సిసి రోడ్లు ఏర్పాటు చేయించారనారు.రి

## ప్రతి మాఘ పౌర్ణమికి బ్రహ్మోత్సవాలు

ప్రతి సంవత్సరం మాఘమాసం పౌర్ణమి రోజున ఇక్కడ స్వామివారి బ్రహ్మోత్స వాల నిర్వహించడం ఆన వాయితిగా వస్తుంది. మూడు రోజులు పాటు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. మూడవరోజు నిర్వహించే స్వామివారి బ్రహ్మోత్సవానికి వేలాదిగా భక్తులు తరలివస్తారు



## రాయల చెరువులో గౌరీ శంకరుల స్వామి గ్రామోత్సవం



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి రాయలచెరువు గ్రామం గౌరీ శంకర ఆలయం నందు మంగళవారం అర్చకులు రుద్రయ్య మాలాదారుల భక్తుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయం నందు స్వామి వారిది ప్రత్యేక అర్చన అభిషేకములతో పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామివారికి ప్రత్యేక వాహనంపై ఊరేగించారు. ఈ సందర్భంగా గౌరీ శంకర్రావు వేషధారణలో కళాకారులు ప్రత్యేక నృత్యాలతో భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మాలాధారులు గ్రామ భక్తులు పాల్గొన్నారు.

## ఐదవ తరగతి ప్రవేశాలకు గిరిజన విద్యార్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం శ్రీనివాసరావు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని గుత్తి మండలం గొల్లల దొడ్డి లో ( సేవాగడ్ ) ఉన్న గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో 2026- 27 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం. శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు మొత్తం 80 సీట్లు ఉన్నాయని, ఇందులో రిజర్వేషన్లు ఆధారంగా ఎస్టీలకు 78 శాతం, ఎస్సీలకు 12 శాతం, బీసీలకు 5 శాతం, ఓసిలకు 2 శాతం, ప్రత్యేక కేటగిరి విద్యార్థులకు 3 శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని, అడ్మిషన్లు కావలసిన విద్యార్థులు ప్రభుత్వ గిరిజన గురుకుల వెబ్ సైట్ లో దరఖాస్తులను నేటి నుండి ఫిబ్రవరి 28 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 4న అనంతపురం జిల్లా విద్యార్థులకు సంబంధించి సేవా గడ్ గురుకుల పాఠశాలలో రాత పరీక్ష నిర్వహించి ప్రతిభవంతులైన విద్యార్థులకు సీట్లకు కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సేవాగడ్ గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సెల్ నెంబర్లు: 9000348173З, 8978239363, 9550655840కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ఆదర్శ వ్యక్తిత్వం... దీటైన వృత్తి నైపుణ్యం







⏩ మొదటి పేజీ తరువాయి

సమాధానమివ్వడంలో సౌమ్యత, నడతలో క్రమశిక్షణ, కోపం ఉక్రోసం లేని చల్లని మాట తీరు, ఆలస్యం అంచుకు చేరనీయని చురుకుదనం, పనితీరులో వేగం, ఉన్నతాధికారులతో చక్కని సంబంధాలు ఆయనలోని వైదుష్యాలు, వారికి వారే సాటి అనిపించుకున్న ఘనా పాటి. అటువంటి ఉపాధ్యాయునితో చదువుకున్న మేమెంతో అదృష్టవంతులమని గర్వపడుతున్న విద్యార్థుల్లోకానికి ఆయనో ధ్రువ నక్షత్రం. పాటిల్ మల్లారెడ్డి బెలుగుప్ప మండలంలో కు గ్రామమైన ఎర్రగుడిలో 8-10-1964లో విశ్రాంతి వ్యాయామ ఉపాధ్యాయునిగా పరమపదించిన కీర్తిశేషులు వెంకటరెడ్డి మొదటి సంతానం, వారి తల్లి శ్రీమతి సుశీలమ్మ పాటిల్ మల్లారెడ్డి ప్రాథమిక విద్యాభ్యాసం ఎర్రగుడి గ్రామంలో మొదలై ఉన్నత పాఠశాల విద్యా బెలుగుప్ప ఉన్నత పాఠశాలలో, ఇంటర్మీడియట్ కళ్యాణదుర్గంలో, డిగ్రీ - బళ్ళారి వీరశైవ కళాశాలో, బిఎడ్ చిక్ బాలాపూర్ లో, ఎమ్మెల్సీ అన్నమలై యూనివర్సిటీలో ముగించుకొని,14 -8-1989లో ప్రభుత్వ ఎస్జిటిగా కళ్యాణదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధుల్లో చేరారు.





గణితోపాధ్యాయుడుగా పదోన్నతితో అదే కళాశాలలో నియమింపబడ్డాడు. తర్వాత అనంతపురం న్యూ టౌన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ, 23-6-2010లో ప్రధానోపాధ్యాయుడిగా కళ్యాణ దుర్గం కేసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నియమింపబడ్డారు. తర్వాత బదిలీపై తాడపత్రి, నార్పల ఉన్నత పాఠశాలలో పనిచేసి 2-7-23లో బెలుగుప్ప మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించి, మండలంలో విద్యాశాఖ పనితీరును సరైన గాడిలో పెట్టడంలో సిద్ధహస్తుడుగా పేరుగాంచి, 5-5-2025లో గుత్తి ఉప విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. వారి ధర్మపత్ని పాటిల్ సునందమ్మ గృహిణికగా, వారికి ఇండియన్ ఆర్మీలో మేజర్ గా పనిచేస్తున్న కుమారుడు పార్టీల్ రాహుల్ రెడ్డి, ఆస్ట్రేలియాలో ఆర్కిటెక్ట్ గా పనిచేస్తున్న కుమార్తె పాటిల్ ప్రియాంక రెడ్డి ఉన్నారు. వారికి ఉత్తమ ఉపాధ్యాయుడిగా, ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా, ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా, చివరగా ఉత్తమ ఉప డిప్యూటీ విద్యాశాఖ అధికారిగా అవార్డ్ ల పంట పండింది, వారి ఆశయం ప్రభుత్వమే ఉచిత విద్య, వైద్యం నిర్వహించాలనుకోవడం. అలాగే ఎంతమంది శిష్యులను తయారుచేసిన యోగా గురువు కూడా, మండలంలో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు వారికి విమానం ప్రయాణం సొంత ఖర్చులతో చేయించడం జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో. మల్లారెడ్డి పదవి విరమణ జనవరి 31వ తేదీన బెలుగుప్పలో జరుగు కార్యక్రమానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రావడం ప్రత్యేక విశేషం.

## " రైల్వే కార్మికుని కుటుంబానికి మజ్దూర్ యూనియన్ రూ.2 లక్షల వితరణ ...



**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** గుంతకల్లు రైల్వే విద్యుత్/డీజిల్ లోకోషెడ్డులో సీనియర్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న పి.రామ్మోహన్ రెడ్డి కుటుంబానికి దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి ఎస్. విజయకుమార్, కోశాధికారి కె.శ్రీనివాసశర్మలు సీనియర్ డిఇఇ సి.వీరయ్య సమక్షంలో రూ.2 లక్షల రూపాయల బీమా చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. స్థానిక రైల్వే విద్యుత్/డీజిల్ లోకో షెడ్?లో విధులు నిర్వర్తిస్తున్న రామ్మోహన్ రెడ్డి గత ఏడాది డిసెంబర్ 08న దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదంలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు.దీంతో? ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో మృతుని కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో మజ్దూర్ యూనియన్ బుధవారం విద్యుత్ లోకో షెడ్ లో జరిగిన కార్యక్రమంలో రూ.2 లక్షల రూపాయల బీమా చెక్కును మృతుని భార్య మహేశ్వరమ్మకు అందజేసి చేయుత నిచ్చింది. ప్రస్తుత సమయంలో బాధిత కుటుంబం విషాద సమయంలో ఉన్నందున కార్మికుని కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ విద్యుత్/డీజిల్ లోకో షెడ్డు విభాగం అధ్యక్షా,కార్యదర్శిలు వై.సుధాకర్, కె.శివాజీ, కోశాధికారి శివణ్ణ, రైల్వే ఇన్స్ టిట్యూట్ కార్యదర్శి యల్లప్ప అధిక సంఖ్యలో షెడ్డు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వేళ సిసిఎస్ పోలీసుల నిఘా... నగరమంతా విస్తృత తనిఖీలు



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం జిల్లా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అర్ధరాత్రి వేళ ప్రత్యేక నిఘా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ నిఘా కార్యక్రమంలో భాగంగా నగరంలోని ప్రధాన రహదారులు, కూడళ్లు, బస్టాండ్ పరిసరాలు, రైల్వే స్టేషన్ ప్రాంతాలు, అనుమానాస్పద ప్రాంతాలు మరియు నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు.రాత్రి వేళల్లో జరుగుతున్న అక్రమ కార్యకలాపాలు, చోరీలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా, అసాంఘిక చర్యలను అరికట్టడమే ఈ నిఘా కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు.తనిఖీల సమయంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మర్యాదపూర్వకంగా పోలీసులు వ్యవహరించారు. ఈ తరహా నిఘా చర్యలతో ప్రజల్లో భద్రతా భావన మరింత పెరుగుతుందని ఈ సందర్భంగా అతను పేర్కొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ ఆలయపునః నిర్మా ణానికి తన వంతు సేవగా మండల కేంద్రానికి చెందిన రూప వెంకటచలమయ్య, రెడ్డమ్మ దంపతులు రూ.1,00,116లు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులుకు అందజేశారు. దాతలను కమిటీ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో వీరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సమాచార హక్కుచట్టంలో దరఖాస్తు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు పంచాయతీలకు సంబంధించిన 13,14,15 వ ఆర్థిక నిధుల ఖర్చులు వాటి వివరాలు వివరనాత్మకంగా ఇవ్వాలని సమాచార హక్కుచట్టం ద్వారా అధ్యక్షులు సోమగుట్ట సోమశేఖర్ రెడ్డి కోరారు. సమాచారం కోసం దరఖాస్తు పత్రాలతో బుధవారం ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డికి దరఖాస్తు చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పలు పంచాయతీల నిధుల కేటాయింపు ఖర్చులు వివరాలను వివరనాత్మకంగా కోరడం జరిగిందన్నారు.

## పరిశ్రమల ఏర్పాటుకు అన్ని విధాల సహకరిస్తాం..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** శ్రీ సత్యసాయి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి పారిశ్రామికవేత్తలకు అన్ని విధాల సహకరిస్తామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశంలో భాగంగా గత ఏడాది స్టేట్ ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ బోర్డ్ తో ఒప్పందం చేసుకున్న దాదాపు 15 మంది ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి త్వరలో భూమి పూజ నిర్వహించాలని కోరారు. వారికి అవసరమైన భూమి కేటాయింపు నుంచి భూమి పూజలు, ఉత్పత్తి ప్రారంభించే వరకు జిల్లా యంత్రాంగం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. వారికి అవసరమైన అనుమతులను సింగల్ డిస్క్ పోర్టల్ ద్వారా సహకారం అందిస్తామన్నారు. జిల్లా నైపుణ అభివృద్ధి సంస్థ ద్వారా ఎంపిక చేసిన అభ్యర్థులకు శిక్షణ కల్పించి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. డిఫెన్స్ సంస్థలైన ఆగ్నేయ ఆశ్రయ, హెచ్ఎఫ్ సిఎల్ కు సంబంధించి కాంపౌండ్ వాల్ నిర్మాణంలో సర్వే డిపార్ట్మెంట్ ద్వారా సహకారం అందించి పనులు మొదలు పెట్టేలా సహకరిస్తామన్నారు. బర్జర్ పెయింట్స్ వారు ట్రయల్ ఉత్పత్తి నుండి రెగ్యులర్ ఉత్పత్తిలోకి రావాలన్నారు. ఇగ్నైటింగ్ మైండ్స్ సంస్థ వారికి భూ కేటాయింపు పై త్వరలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ లో భూమి పూజ నిర్వహించి సెప్టెంబర్ లోగా ఉత్పత్తిలోకి తీసుకురాగలమని పరిశ్రమల ప్రతినిధులు తెలిపారు.

## ఫిబ్రవరి 8న కేజిఎఫ్ చారిత్రాత్మక సభ

◆ లక్షలలో తరలిరానున్న కమ్మ సోదరులు..
◆ ప్రతిష్టాత్మక సభ నిర్వహణ బాధ్యతలు అనంతవాసికి..
◆ ఏర్పాట్లల్లో తల మునకలైన యశ్వంత్ హ్యాపీ ఈవెంట్స్..

ప్రపంచవ్యాప్తంగా ఉన్న కమ్మ సోదరులను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు 2023 వ సంవత్సరంలో కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ ( కే జి ఎఫ్ ) ను జెట్టి కుసుమ కుమార్ వ్యవస్థాపక అధ్యక్షులుగా స్థాపించారు. అప్పుడు హైదరాబాద్ వేదికగా జరిగిన మహాసభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం ఫిబ్రవరి 8వ తేదీన తమిళనాడు తిరువల్లూరు జిల్లా వేమపట్టు గ్రామంలో చారిత్రాత్మకంగా కమ్మ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సన్నహాలు చేస్తున్నారు. తమిళనాడు రాష్ట్రంలో 65 లక్షల మంది కమ్మవారు ఉండగా.. వారందరిని ఒక్కతాటిపైకి తీసుకురావడం.. అలాగే ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశంలోని కమ్మ ప్రముఖులు అందరిని ఈ కమ్మ మహానాడుకు కే జి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు జెట్టి కుసుమకుమార్ ఆహ్వానిస్తున్నారు. రాజకీయ ప్రముఖులతో పాటు వివిధ రంగాలలో నిష్ణాతులైన కమ్మవారు ఈ బృహత్తర కమ్మ మహానాడు సభకు తరలిరానున్నారు. ఇందుకుగాను కే జి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కుసుమ కుమార్ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.



కే జి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కుసుమ కుమార్‌తో హ్యాపీ ఈవెంట్స్ వ్యవస్థాపకులు యశ్వంత్



**దేశంలోనే మొట్టమొదటి కమ్మ భారీ బహిరంగ సభ.. అనంతవాసి యశ్వంత్ హ్యాపీ ఈవెంట్స్ కు నిర్వహణ బాధ్యత..**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఫిబ్రవరి 8వ తేదీన తమిళనాడు తిరువల్లూరు జిల్లా వేమపట్టు గ్రామంలో నిర్వహించ తలపెట్టిన ఈ కమ్మ మహానాడు సభకు దేశం నలుమూలల నుండి లక్షలలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు తరలిరానున్నారు. ఇంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమం నిర్వహణ బాధ్యతలను కే జి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు జెట్టి కుసుమకుమార్ అనంతవాసి అయిన హ్యాపీ ఈవెంట్ నిర్వాహకులు యశ్వంత్ కు అప్పగించారు. యశ్వంత్.. ఇప్పటికే భారీ ఈవెంట్ల నిర్వహణలో ఎంతో మంచి పేరు సంపాదించుకున్నారు. సెలబ్రిటీలు, రాజకీయ ప్రముఖులు, సినీ తారల శుభకార్యాల నిర్వహణలో హ్యాపీ ఈవెంట్స్ ఓ భాగంగా నిలిచే విధంగా యశ్వంత్ విజయవంతంగా నిర్వహించడంలో సిద్ధహస్తుడు. యశ్వంత్ ప్రతిభను గుర్తించిన కే జి ఎఫ్ వ్యవస్థాపకులు కుసుమ కుమార్ ఈ బృహత్తర కార్యక్రమ నిర్వహణ బాధ్యతను హ్యాపీ ఈవెంట్స్ కు అప్పగించారు. ఇప్పటికే గ్రౌండ్ వర్క్ ప్రారంభమైందని, కమ్మ మహానాడు సభ కార్యక్రమ నిర్వహణను హ్యాపీ ఈవెంట్స్ టీం ఒక ఛాలెంజ్ గా తీసుకుందని యశ్వంత్ తెలిపారు. ఇప్పటికే తాము తమిళనాడు లో హీరో విజయ్ దళపతి నిర్వహించిన టి వి కె సభను పది లక్షల మందితో విజయవంతం చేశామని.. అంతకుమించి ఈ కే జి ఎఫ్ కమ్మ మహానాడు సభ విజయవంతం చేస్తామని యశ్వంత్ స్పష్టం చేశారు.

## పాడి ద్వారా రైతుకు నిత్యాదాయం కల్పించడానికి గోకులం షెడ్ నిర్మాణం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** సాగు ద్వారా నష్టాలు బారిన పడుతున్న రైతాంగానికి పాడి పరిశ్రమ ద్వారా ఆర్థిక భరోసా, ప్రభుత్వం గోకుల్ షెడ్ల నిర్మాణం చేపట్టిందని తెలుగు దేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ తెలిపారు. మండల పరిధిలోని మంగళ మడక గ్రామంలో నూతనంగా మంజూరైన మూడు గోకులం షెడ్లు నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గతంలో పశు సంపద, వ్యవసాయ భూముల ఆధారంగా గ్రామాల్లో రైతుల ఆర్థిక పరిస్థితిని గుర్తించే వారు అని, గత వైభవాన్ని పునరుద్ధరించాలని ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగఅభివృద్ధికి పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టిందన్నారు. సాగు వ్యయం పెరిగి నష్టాల పాలవుతున్న రైతాంగానికి పాడిద్వారా ఆర్థిక తోడ్పాటు నిత్యా దాయ కల్పనకు రాష్ట్ర వ్యాప్తంగా గోకులం షెడ్ల నిర్మాణాలను చేపట్టిందన్నారు. తద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధి సాధిస్తుందన్నారు. గోకులం షెడ్ల ద్వారా రైతన్నకు ఆర్థిక భరోసా తో పాటు పశుసంపద అభివృద్ధి సాధిస్తుందన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం లింగ నిర్ధారిత పాడి పశువులు పొందడానికి విరివిగా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. లింగ నిర్ధారిత పాడి పశువుల ద్వారా నాణ్యమైన పాడి ఆవులను పొందే అవకాశం రైతన్నలకు లభిస్తుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున గోకుల చెట్ల నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టిందని అందులో భాగంగా మంగళ మడుగు గ్రామానికి చెందిన స్వర్ణ కారు రైతులు నారాయణమ్మ, భారతి, చెన్నకేశవులకు గోకులం షెడ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శకుంతలా, ఏపీవో ఆదెప్ప, గోపాల్, చంద్ర స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఇంటింటి చెత్త సేకరణ పక్కాగా చేపట్టాలి

**- స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ట్రాక్టర్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** :స్వచ్ఛ ఆంధ్ర కార్పేరేషన్ ద్వారా అనంతపురం రూరల్ మండలానికి కేటాయించిన ఐదు ట్రాక్టర్లను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ బుధవారం నగరంలోని తన క్యాంప్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇంటింటా చెత్త సేకరణ కోసం ఐదు పంచాయతీలకు ట్రాక్టర్లను కేటాయించారు. అక్కంపల్లి, కక్కలపల్లి రూరల్, కురుగుంట, సోమలదొడ్డి, ఉప్పరపల్లి పంచాయతీలకు ట్రాక్టర్లు మరియు ట్రాలీలు మంజూరు కాగా.. వాటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డీపీఓ నాగరాజు నాయుడు, డీఎల్.పి.ఓ నాగశివలీల, ఎంపీడీఓ దివాకర్ , డి ఎల్ డిఓ విజయ్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, రాచానుపల్లి ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్ పాముురాయి రఘు, టిడిపి రైతు విభాగం నియోజకవర్గం అధ్యక్షులు కురుగుంట నారాయణస్వామి, ఇతర అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ప్రజల నుండి ప్లాస్టిక్ , ఇతర రీసైక్లింగ్ సంబంధించిన వస్తువులు తీసుకుని వాటికి షాంపూలు, టీ పొడి, సర్ఫ్ తదితర గృహ అవసరాలకు ఉపయోగరమైన సరుకులు అందజేస్తారని తెలిపారు. ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో వీటిని అందిస్తోందన్నారు. క్రమంగా తప్పకుండా గ్రామాల్లో కూడా ఇంటింటా చెత్త సేకరణ జరగాలన్నారు. గ్రామస్థులు కూడా చెత్తను ట్రాక్టర్లు వచ్చినప్పుడు ఇచ్చి సహకరించాలని.. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## ధర్మవరంలో మద్యం బార్లకు రీ నోటిఫికేషన్



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి శ్రీ గోవింద నాయక్ ధర్మవరంలో 2 బార్లకు దరఖాస్తులకు రి నోటిఫికేషన్ ఇస్తున్నట్లు ధర్మవరం ఎక్సైజ్ సీఐ చంద్రమౌళి పేర్కొన్నారు. ధర్మవరం మున్సిపాలిటీలోని జి. ఎస్ ఎల్. నెం.5, జి. ఎస్ఎల్. నెం.6 సంబంధించి రెండు మద్యం బార్లకు 05.02.2026 నుంచి 31.08.2028 పై తెలిపిన కాలానికి లైసెన్సు పొందడం కొరకు, ఈ బార్లకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 28.01.2026 నుంచి 04.02.2026 వ తేదీ సాయంత్రం 06.00 వరకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. దరఖాస్తు దారులు ఆన్లైన్, హైబ్రిడ్ మరియు ఆఫ్ లైన్ పద్ధతి లో తమ దరఖాస్తు చేయడానికి అవకాశం కల్పించడం జరిగింది. ఆఫ్ లైన్ పద్ధతి లో అభ్యర్థులు పుట్టపర్తి లోని డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేయవలసి ఉంటుందన్నారు. దరఖాస్తులందరూ తప్పకుండా నాన్ రిఫండబుల్ దరఖాస్తు రుసుము రూపాయలు రూ.5 లక్షలు ఆన్లైన్/చలన/డీడీ ల రూపంలోను, అట్లే ప్రాసెసింగ్ రుసుము రూ.10 వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులు ఎన్ని బార్ల కైనా దరఖాస్తులు చేయవచ్చు అలాగే ఒకే బార్ కి ఎన్ని దరఖాస్తులు అయినా చేసుకోవచ్చు. 05.02.2026 తేదీన ఉదయం 8.00 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం నందు పైన నోటిఫై చేయబడిన బార్లకు లైసెన్స్ దారులను లాటరీ నిర్వహిస్తామన్నారు. దరఖాస్తుదారులు ఈ లాటరీ ప్రక్రియ లో పాల్గొనడానికి తమ ఎంట్రీ పాస్ లను తప్పకుండా తీసుకుని రావాల్సి ఉంటుంది.

## భద్రావతి, భావనా ఋషీంద్రుల కళ్యాణ మహోత్సవంలో పరిటాల శ్రీరామ్





**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని బ్రాహ్మణవీధిలో ఉన్న శ్రీ భక్త మార్కేండయస్వామి ఆలయంలో భద్రావతి, భావనా ఋషీంద్రుల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ప్రతి ఏటా స్వామి వారికి మాఘ శుద్ధ దశమి రోజున స్వామి వారికి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈసారి జరిగిన 60వ కళ్యాణ మహోత్సవ వేడుకలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. నిర్వాహకులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీరామ్ కళ్యాణమహోత్సవాన్ని తిలకరించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం ప్రజలపై భావనా ఋషీంద్రుల ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఎంతో విశిష్టత కలిగిన భక్త మార్కేండేయస్వామి ఆలయ నిర్వాహకులు ప్రతి ఏటా స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, ఫనికుమార్, జింకా పురుషోత్తం, జింకా నాఘభూషణ తదితరులు పాల్గొన్నారు.

## జీవితం మీద విరక్తి చెంది వృద్ధుడు ఆత్మహత్య



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన గూడూరు ఆంజనేయులు (76) జీవితం మీద విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయాన ఉరివేసుకొని మృతి చెందాడు. ఈ సందర్భంగా వన్ టౌన్ పోలీసులు మాట్లాడుతూ మృతుడు బిపి, షుగర్ ఉన్నందున కొన్ని నెలల కిందట కుడికాలను ఆపరేషన్ చేసి తొలగించడం జరిగిందని, అనంతరం ఏడు నెలల కిందట రోడ్డు ప్రమాదంలో అదే కాలుకు తిరిగి దెబ్బ తీవ్రంగా తగలడంతో, కుటుంబ సభ్యులు కాలుకు ప్లేటు వేసి వైద్య చికిత్సలను అందించారు. కానీ తనవల్ల కుటుంబంతో పాటు తన భార్య మస్తానమ్మ కూడా ఇబ్బందులు పడుతోందన్న మనసులో పెట్టుకొని, మనస్థాపనతో ఎవరూ లేని సమయాన ఉరి వేసుకోవడం జరిగిందని తెలిపారు. మృతులకు భార్య మస్తానమ్మతో పాటు ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు కలరు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## గ్రూప్-2లో కొలువు సాధించిన స్వర్ణ వార్డు ఉద్యోగి షేక్ దాదా పీర్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘం 12వ వార్డులో మార్కెట్ వీధి నందు వార్డు పరిపాలన కార్యదర్శిగా విధులు కొనసాగిస్తున్న షేక్ దాదా పీర్ గ్రూప్ టు ఫలితాలలో నాన్ ఎగ్జిక్యూటివ్ క్యాటగిరి నందు డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్ లో జూనియర్ అసిస్టెంట్ పోస్టుకు ఎంపిక కావడం జరిగింది. ఇతని విజయం పట్ల మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, రాష్ట్ర స్వర్ణ గ్రామం, వాడు ఉద్యోగుల అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, తోటి ఉద్యోగులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సమయాన్ని సక్రమంగా వినియోగించుకొని కఠినమైన పోటీ పరీక్షల్లో విజయం సాధించడం అభినందనీయతగా విషయమన్నారు. కష్టపడితే ఎంతటి కష్టాన్ని అయిన సాధించవచ్చునని షేక్ దాదా పీర్ నిరూపించడం జరిగిందని తెలిపారు.

## గురుకుల పాఠశాలలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం

**పాల్గొన్న సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి**



గోరంట్ల, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎస్టీ బాలికల గురుకుల పాఠశాల నందు సోమందేపల్లి సిడిపీఓ డా శాంతలక్ష్మి భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలికలకు బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలందరూ ఈ వయసులోనే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానిని సాధించడానికి కృషి చేయాలన్నారు. బాలికలందరూ ఉన్నత చదువులు చదువుకొని వారి జీవితాలను ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలి అని తెలియజేశారు. బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవడం వలన తల్లిదండ్రులకు నమ్మకం ఏర్పడి చిన్న వయసులో వివాహం చేయాలనే ఆలోచన రాదన్నారు. బాల్య వివాహాల వలన బాలికలకు శారీరకంగా, మానసికంగా, సామాజికంగా చాలా సమస్యలు వస్తాయని, అందుకే వాటిని నిరోధించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం బాలికలకు చాలా నిధులు మంజూరు చేసి పౌష్టికాహారం, వసతి, దుస్తులు, చదువు అందజేస్తుందని దీనిని వినియోగించుకొని బాగా చదువు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, సూపర్వైజర్ నాగరాణి, అంగన్వాడి కార్యకర్త మంజుల పాల్గొన్నారు.

## జాతీయస్థాయి జూడో పోటీలకు జీవనజ్యోతి పాఠశాల విద్యార్థిని




**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** జీవనజ్యోతి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వెన్ వైష్ణవి నవంబర్ 28 నుండి 30 వరకు చిగిచెర్ల గ్రామంలో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 19 రాష్ట్రస్థాయి జూడో పోటీలలో మొదటి స్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని పాఠశాల హెడ్ మిస్టర్స్ సిస్టర్ సుజాత తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ఢిల్లీలో 30 వ తేది నుంచి ఫిబ్రవరి 3 వ తేది వరకు జరిగే జాతీయస్థాయి అండర్ 19 జూడో పోటీలలో పాల్గొంటుందని తెలియజేశారు ఎంపికైన విద్యార్థినిని పాఠశాల హెడ్ మిస్టర్స్ సిస్టర్ సుజాత కరస్పాండెంట్ సిస్టర్ రిసి ఉపాధ్యాయ ఉపాధ్యాయినీ బృందం తల్లిదండ్రులు తోటి విద్యార్థులు అభినందించారు.

## పశువుల బీమా సద్వినియోగం చేసుకొండి

**మండల పశువైద్యాధికారి డాక్టర్ శేఖర్**



ధర్మవరం రూరల్మేజర్ న్యూస్ . మండలంలోని చిగిచెర్ల గ్రామంలో పశు ఆరోగ్య శిబిరంలో భాగంగా బుధవారం పాడి పశువులకు పశువుల బీమా చేశారు ఈ పథకం ద్వారా పాడి పశువులు అనారోగ్యాల కారణాల విద్య ప్రమాదవశాత్తు మృతి చెందితే వాటికి పరిహారం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ చిగిచెర్ల ఓబిరెడ్డి, రాఘవరెడ్డి, పాడి రైతులు శంకర్ రెడ్డి, నారాయణస్వామి పశు వైద్య సహాయకులు ప్రభాకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన నవదశ వార్షిక బ్రహ్మోత్సవాలు

**- శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు నవదశ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ, శ్రీ గణపతి సచ్చిదానంద దత్త జాన బోధ సభా ట్రస్ట్ కమిటీ సభ్యులు మేటికల కులయప్ప, దత్త శివ, బిల్లే నాగప్ప, సాగసురేష్, శంకర సంజీవులు, రంగా, శీనా, గుద్దటి రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్టమొదటి రోజున ఆలయంలో సాయంత్రం భగవత్ ప్రార్థన విశ్వకేశన ఆరాధన రక్షాబంధనం యాగశాల ప్రవేశం అఖండ దీపారాధన నాటి కార్యక్రమాలను అర్చకులు సుదర్శన చార్యులు, నాగ నరసింహ వేదమంత్రాలు మంగళ వాయిద్యాలతో నిర్వహించడం జరిగిందన్నారు. తదుపరి మూలవిరాట్ విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు భక్తాదుల ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు, దాతలు, ఆలయ అభివృద్ధి కమిటీ, ఎస్ డి హెచ్ ఎస్ వాలంటీర్లు, మహిళా మండలి తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

### పాత నేరస్తులపై నిఘా ఉంచాలని ఆదేశం

### కర్ణాటక మద్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం



**చెన్నేకొత్తపల్లి:( మేజర్ న్యూస్)** అనంతపురం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ నాగమద్దయ్య బుధవారం సీకేపల్లి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్?ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ విభాగం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరామ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు:

**పాత నేరస్తులపై నిఘా:** గతంలో ఎక్సైజ్ నేరాలకు పాల్పడిన పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, అవసరమైన వారిని వెంటనే బైండోవర్ చేయాలని ఆదేశించారు. అక్రమ మద్యం నియంత్రణ: పొరుగు రాష్ట్రమైన కర్ణాటక నుంచి మద్యం అక్రమంగా సరఫరా కాకుండా సరిహద్దుల్లో కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మద్యం షాపుల్లో విక్రయాలు ఖచ్చితంగా ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే జరగాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో సీకేపల్లి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం. ఫరూక్ అజాం, సబ్ ఇన్స్పెక్టర్ వి. శివప్రసాద్ మరియు ఇతర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ ట్రస్టు ద్వారా రూ.12 లక్షల వినికిడి పరికరాలు ఉచితంగా పంపిణీ



**తలుపుల, మేజర్ న్యూస్:** తలుపుల మండల కేంద్రంలోని సొసైటీ ఆఫీస్ నందు బుధవారం రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా వినికిడి పరికరాలు పంపిణీ చేయడం జరిగింది. ఫ్రెండ్స్ ట్రస్ట్ చైర్ పర్సన్ మన్సూర్ మాట్లాడుతూ 60 మందికి వినికిడి పరికరాలు అందించడం జరిగిందని, ఒక్కొక్క మిషన్ ఖర్చు రూ. 20వేలు మొత్తం మిషన్ల ఖర్చు సుమా రుగా రూ. 12 లక్షలని తెలిపారు. చెవి సమస్య ఉన్నవారు చెవులు వినపడక ప్రతిరోజు ఇబ్బంది పడుతున్నారు. అని గ్రహించి ఈ వినికిడి పరికరాలు అందిం చడం జరిగిందని, అలాగే పేద ప్రజల సంతోషమే ట్రస్ట్ లక్ష్యం అని భవిష్యత్తులో మరింత సేవా కార్యక్ర మాలు చేస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీవాణి స్కూల్ కరస్పాండెంట్ చంద్ర, హోమియోపతి వైద్య అధికారి లక్ష్మీ నరసయ్య, శ్రేయోభిలాషి అంజన బాబు, దివ్యాంగుల సెక్రటరీ శ్రీరాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### తంగేకుంటకు జడ్పీహెచ్ఎస్

## రూ.50 వేలు విరాళం

**ఓడిచెరువు, మేజర్ న్యూస్:** మండలంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ హెబ్బార్ అమర్నాథ్ తంగేడుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 50 వేలు విరాళం అందజేశారు. పాఠశాల గ్రౌండ్?ను సమతలం చేయ డానికి ఈ మొత్తాన్ని విద్యార్థుల ఉపయోగించాలని ఆయన ప్రతిపాదిం చారు. తన తండ్రి సోస్ట్రిమ్ దారుడు కృష్ణమూర్తి పాఠశాల కు భూమి విరాళంగా ఇచ్చాడని, అందు లోనే పాఠశాల నిర్మించి ఎంతో మంది విద్యార్థులు ఉద్యోగస్తులుగా మారడం జరిగిందన్నారు. పాఠశా లలో అనేకమంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్నారు. పాఠశాల మంచి పేరు తెచ్చారని అది గమనించిన నేను నా వంతు సహాయం చేయాలని నిర్ణయిం చుకు న్నానని తెలియజేశారు. గ్రౌండును మరమ్మత్తు చేయించడానికి తన వంతు కృషి చేస్తున్నా నని ఇక ఎప్పుడైనా పాఠశాలకు అవసర మైన పనులను చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేష్, తిరుపాల్ నాయక్ ,కలిముల్లా, జనార్ధన తదితరులు పాల్గొన్నారు.



## తీసుకున్న రుణ సొమ్ములో అసలు కడితే... వడ్డీ మాఫీ

- ఎన్ఎస్ఎఫ్ డిసి, ఎన్ఎస్ కెఎఫ్ డీసీ సబ్సిడీ రుణాలు పొందిన లబ్ధిదారులకు సదవకాశం
- కూటమి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్లు యస్.గంగాధర్, కె.కమలమ్మ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా గతంలో సబ్సిడీ రుణాలు ఎస్సీ లబ్ధిదారులకు అసలు కడితే.. వడ్డీని మాఫీ చేసే అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్లు ఎస్ గంగాధర్, కే కమలమ్మ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో జిల్లా ఈడి కుముదతో కలసి వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2015-16 నుండి 2018-19 సంవత్సరము వరకు ఎన్ఎస్ ఎఫ్ డిసి, ఎన్ఎస్ కె ఎఫ్ డిసి రుణాలు తీసుకున్న లబ్ధిదారులు ఇప్పటివరకు వున్న అసలు మొత్తము 4 నెలలు లోపుల అనగా ఏప్రిల్ 30, 2026 నాటికి చెల్లించగలరో వారికి వడ్డీ మాఫీ చేయబడునని ఉత్తర్వులు జారీ చేయబడిందని తెలిపారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, గడువులోపు రుణాలు తిరిగి చెల్లించాలన్నారు. కరోనా ఇతర ఆర్థిక ఇబ్బందుల వల్ల లబ్ధిదారులు సకాలంలో రుణాలు చెల్లించలేకపోయారని, వారిని ఆదుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. జిల్లాలోని యస్.సి సామాజిక వర్గానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక అద్భుతమైన నూతన సంవత్సర కానుకను అందించారన్నారు. ఇప్పటికే ఒక ఇన్-స్టాల్మెంట్ గడువు ముగిసిందని, మిగిలిన రెండు ఇన్-స్టాల్మెంట్లు అంటే ఫిబ్రవరి , మార్చి నెలల్లోపు లబ్ధిదారులు తమ అసలు రుణాన్ని చెల్లించి, వడ్డీ మాఫీ ప్రయోజనాన్ని పొందాలని కోరారు. 2015-16 నుంచి 2018-19 వ సంవత్సరం వరకు స్వయం ఉపాధి పథకముల క్రింద యస్.సి కార్పోరేషన్ పొందిన 776 మంది లబ్ధిదారులకు రూ. 21,49,64,998 రూపాయల రుణము మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో 90 మంది లబ్ధిదారులు రుణాలు పూర్తిగా చెల్లించగా, ఇంకా 686 మంది లబ్ధిదారులు రుణాలు చెల్లించాల్సి ఉందని, రుణాలు చెల్లించాల్సిన మొత్తము 14,85,20,186 రూపాయలు ఉందన్నారు. ఇందులో అసలు 12,82,18,928 రూపాయలు, వడ్డీ 2,03,01,258 రూపాయలు ఉందని తెలిపారు. ఉమ్మడి అనంతపురము జిల్లాలోని ఎన్ ఎస్ కే డి సి పథకము క్రింద 2015-16 నుంచి 2018-19 వ సంవత్సరం వరకు స్వయం ఉపాధి పథకముల క్రింద యస్.సి కార్పోరేషన్, అనంతపురము ద్వారా రుణాలు పొందిన 354 మంది లబ్ధిదారులకు 9,26,07,088 రూపాయల రుణము మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో 14 మంది లబ్ధిదారులు రుణాలు పూర్తిగా చెల్లించగా, ఇంకా 340 మంది లబ్ధిదారులు రుణాలు చెల్లించాల్సి ఉందని, రుణాలు చెల్లించాల్సిన మొత్తము రూ. 7,80,35,197 ఉందన్నారు. ఇందులో అసలు రూ. 7,33,35,047 , వడ్డీ రూ. 47,00,150 రూపాయలు ఉందని తెలిపారు. కొత్త రుణాలకు సంబంధించి ప్రభుత్వం నుండి ఇంకా ఎటువంటి అధికారిక ఉత్తర్వులు రాలేదని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. దళితుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉమ్మడి అనంతపురం జిల్లా దళితుల తరపున ధన్యవాదాలు తెలిపారు. పాత రుణాలు చెల్లిస్తేనే కొత్త వారికి రుణాలు ఇచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

### కష్టపడే ప్రతి ఒక్కరికి

## పార్టీలో గుర్తింపు..

-వైఎస్సార్ సీపీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి
-కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** వైఎస్సార్ సీపీ కోసం కష్టపడే ప్రతి కార్య కర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుందని నల్లచెరువు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మొండెం రవికుమార్ రెడ్డి తెలిపారు. మండ లంలోని ఓరువాయి పంచాయతీ లో కన్వీనర్ రవికుమార్ రెడ్డి ఆధ్వర్యం లో బుధవారం రచ్చ బండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ గ్రామ నాయకుల సమ్మతితో గ్రామ కమిటీ లను సభ్యులను ఎంపిక చేశారు. కన్వీనర్ రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ఏ కార్యక్రమం తలపెట్టిన ఆదర్శంగా నిలుస్తున్నామంటే అందుకు ప్రధాన కారణం పార్టీలో ఉండే నికార్సైన కార్యకర్తలు మన పార్టీలో ఉండ డమేనన్నారు. కష్ట పడి పని చేసే ప్రతి కార్యకర్తకు కమిటీలలో చోటు కల్పించామన్నారు. ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు బండ్రేవు నరసింహారెడ్డి, పోరెడ్డి వెంకటరెడ్డి, నరసింహ రెడ్డి, పల్లె వెంకటరెడ్డి, టి. ఆనంద్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ( పాలపాటి దిన్నె టెంపుల్ మాజీ చైర్మన్) ఆనంద్ రెడ్డి, కమిటీ పరిశీలకుడు రమణా రెడ్డి, గ్రామ ఐటి అడ్వైజర్ బోనాల ఖాదర్ వలి, మైనార్టీ నాయకులు నజీర్, మహమ్మద్ రఫీ, మొండెం చంద్ర శేఖర్ రెడ్డి, మండల యూత్ కన్వీనర్ షేక్ మన్సూర్ భాష, ఎర్రగుడి ప్రభాకర్, నాయకులు జామ కాయల రమణారెడ్డి, బత్ర నరసింహా రెడ్డి, రవికుమార్ రెడ్డి, భాస్కర్ నాయుడు, రామాంజనేయులు, ఆదినారాయణ రవులు, జీవి ఎల్లప్ప, క్రిష్టప్ప, గంగన్న, తిరుపాల్, రెడ్డప్ప రెడ్డి, పోలం ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రత ప్రచారం... ఆటోలపై సందేశాలు, పోస్టర్లతో ప్రజలకు అవగాహన

### నాలుగో పట్టణ సిఐ జగదీష్



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నాలుగో పట్టణ పోలీసులు చేపట్టారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మిషన్ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రచారం నిర్వహించారు. నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లను అతికించారు. అలాగే ఆటోల ద్వారా రోడ్డు భద్రతా సందేశాలను ప్రచారం చేస్తూ వాహనదారులు, పాదచారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయాలు ఏర్పడతాయని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రజలంతా రోడ్డు భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించి, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని పోలీసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

### శిరస్త్రాణం ధరించి

## మీ విలువైన ప్రాణాలు కాపాడుకోండి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** వాహనదారులు శిరస్రానం ధరించి, రోడ్డుకు సంబంధించిన నియమ నిబంధనలు పాటించి, మీ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ( ఎంవిఐ) విశ్వనాథ రెడ్డి, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు... బుధవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారి రోడ్లు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆటో డ్రైవర్లు స్థానిక ప్రజలకు రోడ్డు నియమ నిబంధనాలపై అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమర గౌడ్, హెడ్ కానిస్టేబుల్ గంగన్న, శ్రీనివాసులు, పోలీసులు కృష్ణారెడ్డి, మల్లికార్జున, రమేష్, తదితరులు పాల్గొన్నారు..

## బత్తినగారి పల్లెలో ఉచిత పశు వైద్య శిబిరం

**ఎన్ పికుంట, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బత్తినిగారిపల్లిలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు పశు వైద్యాధికారి బాల నాయక్ తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గేదెలకు, పశువులకు, గొర్రెలు ,మేకలకు ఉచితంగా మందులు అందజేసినట్లు తెలి పారు. తట్టు గాలి కుంటు వ్యాధి, బొబ్బలు వ్యాధులకు మందులు సరఫరా చేసినట్లు తెలిపారు. అత్యవసర వ్యాధుల కు మండల కేంద్రం లోని పశువైద్యాధి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేసి జి సి నరసిం హులు, జనార్ధన, తిరుపాలు, మల్లి కార్జున తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్లతో పరిశీలన

**జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు**
**అసాంఘిక కార్యకలాపాలు, ఓపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక నిఘా..**





పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ జిల్లావ్యాప్తంగా పరిసర అటవీ ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసేందుకు పోలీసు శాఖ ప్రత్యేక డ్రోన్? పర్యవేక్షణ నిర్వహించింది. అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, మరియు ప్రజా భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ బుధవారం లేపాక్షి మండలంలోని పలు ప్రాంతాలలో హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ, సిబ్బందితో కలిసి డ్రోన్ ద్వారా అ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, చెరువులు, మరియు అనుమానాస్పదగా కనిపించే చలనాలను రికార్డు చేయడం జరిగింది. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టారు. పోలీసు అధికారుల సమాచారం ప్రకారం, ఇటువంటి డ్రోన్ పర్యవేక్షణలు తరచుగా నిర్వహించడం ద్వారా మండలంలో నేర కార్యకలాపాలను అరికట్టడంలో పెద్దగా ఉపయోగపడుతుందని, ప్రజలు ఎటువంటి అనుమానాస్పద చలనం గమనించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సిఐ జనార్ధన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై , స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# పూరిలో ఆపదలో చిక్కుకున్న ధర్మవరం వాసులు

**- అండగా నిలిచిన మంత్రి సత్య కుమార్ యాదవ్**





**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిది , మేజర్ న్యూస్:** ప్రజల పట్ల తనకున్న బాధ్యత, మానవీయ దృక్పథాన్ని రాష్ట్ర వైద్య ఢ ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మరోసారి నిరూపించారు. రాష్ట్ర కేబినెట్ సమావేశంలో పాల్గొంటున్న సమయంలోనూ, తన నియోజకవర్గానికి చెందిన ప్రజలు ఆపదలో ఉన్నారన్న విషయం తెలిసిన వెంటనే కేవలం ఐదు నిమిషాల్లోనే స్పందించి, మానవత్వానికి నిలువెత్తుగా నిలిచారు.

ధర్మవరం నియోజకవర్గానికి చెందిన శారద నగర్ వాసులు లక్ష్మీ దేవి కుటుంబం (మొత్తం ఆరు మంది -- అందులో ఇద్దరు చిన్నపిల్లలు) పూరి జగన్నాథ టెంపుల్ దర్శనానికి వెళ్లిన సందర్భంగా అక్కడ అనుకోని ప్రమాదంలో వారితో తీసుకెళ్లిన లగేజ్ మొత్తాన్ని కోల్పోయారు. ఆర్థికంగా, భౌతికంగా ఎలాంటి సహాయం లేని పరిస్థితిలో ఆ కుటుంబం రెండు రోజుల పాటు రైల్వే స్టేషన్?లోనే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి వచ్చింది.

ఈ సమాచారం అందిన వెంటనే, ఎలాంటి ఆలస్యం లేకుండా స్పందించిన మంత్రి అక్కడ ఉన్న తన పరిచయస్తులను తక్షణమే రంగంలోకి దింపి, బాధిత కుటుంబానికి అవసరమైన ట్రైన్ టికెట్లు, ప్రయాణ ఖర్చులు, తాత్కాలిక వసతి వంటి అన్ని ఏర్పాట్లు చేయించారు. ఇలాంటి ఘటనలు ప్రజల్లో ప్రభుత్వంపై, నమ్మకాన్ని మరింత బలపరుస్తున్నాయని, ప్రజలకు అండగా నిలిచే నాయకుడిగా మంత్రి సత్య కుమార్ యాదవ్ నిలుస్తున్నారని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పారా క్రీడాకారులకు అండగా నిలిచిన మంత్రి సత్య కుమార్ యాదవ్



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** 8వ పారా స్పోర్ట్స్ నేషనల్ సెలెక్షన్ పోటీలలో భాగంగా ఈ నెల 27వ తేదీన నెల్లూరు నగరంలోని ఎస్ వి సుబ్బారెడ్డి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా పారా క్రీడాకారులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో పారా స్పోర్ట్స్ అసోసియేషన్, సర్వ శిక్షణ అభియాన్ మరియు ఆర్ డి ట ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి సుమారు 70 మంది పారా క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ తరపున ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన 42 మంది క్రీడాకారులు పాల్గొనగా, నెల్లూరులో వారికి బస, భోజన సౌకర్యాల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న సందర్భంలో రాష్ట్ర వైద్య ఢ ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారిని ఆశ్రయించారు. క్రీడాకారుల పరిస్థితిని తెలుసుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా, వెంటనే స్పందించి ఆయన మార్గదర్శకత్వంలో నడుస్తున్న సంస్కృతి సేవ సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి ని ఆదేశించి, నెల్లూరులోని ఒక ప్రైవేట్ హాస్టల్?లో 42 మంది పారా క్రీడాకారులకు పూర్తి స్థాయిలో బస మరియు భోజన సౌకర్యాలను ఏర్పాటు చేయించారు. అలాగే నెల్లూరులో మల్లికార్జున రెడ్డి అర్ధరాత్రి ట్రైన్ దిగిన క్షణం నుండి క్రీడాకారులు హాస్టల్?లో సురక్షితంగా బస చేసే వరకు వారితోనే ఉండి, అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందనీయం. మంత్రి సత్య కుమార్ యాదవ్ చూపించిన మానవీయత, ప్రేమాభిమానాలు, దివ్యాంగుల పట్ల ఉన్న ప్రత్యేక శ్రద్ధ వల్ల క్రీడాకారులు అత్యంత ఉత్సాహంతో పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో అత్యధిక మెడల్స్ సాధించడమే కాకుండా, ఉమ్మడి అనంతపురం జిల్లా ఓవర్ ఆల్ ఛాంపియన్ ట్రోఫీని కూడా కైవసం చేసుకోవడం గర్వకారణం. ఈ విజయానికి మూలకారణమైన మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారం, ప్రోత్సాహం ఎప్పటికీ మర్చిపోలేనిదని, దివ్యాంగ క్రీడాకారుల తరపున ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దారుణం

**రెండు రోజుల చిన్నారిని ఎత్తుకెళ్లిన సమీప బంధువు**
**నిద్రావస్థలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి యంత్రాంగం**
**ఆలస్యంగా తేరుకున్న సిబ్బంది**
**తీవ్ర నిర్లక్ష్యమే కారణం అంటూ ఆరోపణలు**

**అనంతపురం, మేజర్ న్యూస్** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దారుణమైన ఘటన చోటు చేసుకుంది. రెండు రోజుల క్రితం పుట్టిన చిన్నారిని వారి సమీప బంధువు బుధవారం మధ్యాహ్నం ఎత్తుకెళ్లిన ఘటన తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటనకు సంబంధించి ఆలస్యంగా చేరుకున్న గైనిక్ వార్డులోని సిబ్బంది తమ విధులు ముగించుకుని తిరిగి వెళ్లే సమయంలో చిన్నారి మిస్సింగ్ అయినట్లుగా గుర్తించారు. కనీస బాధ్యతలను మరిచిపోయిన సంబంధిత ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సిబ్బంది ఎనిమిది గంటల సమయంలో వచ్చి హడావుడి చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితికి కారకులైన అధికార యంత్రాంగమే తీవ్ర నిర్లక్ష్యం ప్రధాన కారణం అంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సెక్యూరిటీ సిబ్బంది నిర్లక్ష్యం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సంబంధిత సిబ్బంది అలసత్వపు వైఖరితో ఇలాంటి పరిస్థితి నెలకొందని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## స్థానికంగా ఉండాల్సిన అధికారులు ఎక్కడ...

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో స్థానికంగా రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ ఆర్ ఎం ఓ తప్పనిసరిగా 24 గంటలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహించాల్సి ఉంది. కానీ ఇక్కడి అధికారులు మాత్రం నాలుగు గంటల తర్వాత ఒక్కరు కూడా ఆసుపత్రిలో కనుచూపుమేర కూడా కనిపించకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. పర్యవేక్షణ ఎలాగూ చేయరు కానీ కనీసం వారి బాధ్యతలను ఏమాత్రం పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత కొన్ని రోజులుగా చోటుచేసుకుంటున్న దౌర్భాగ్యమైన వ్యవహారానికి ఇక్కడి అధికార యంత్రాంగమే




ప్రధాన కారణమని విమర్శిస్తున్నారు.

## చిన్నారి మిస్సింగ్...

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నగర శివారు ప్రాంతంలోని బిజెపి కొట్టాలకు చెందిన వివాహిత రెండు రోజుల క్రితం ఓ చిన్నారిని జన్మనిచ్చింది. ఆమెకు బుధవారం మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాల సమయంలో వారి సమీప బంధువు స్నానం చేసేందుకు తీసుకెళ్లి తిరిగి తీసుకురాలేదని గర్భిణి తెలిపింది. అయితే బ్యూటీ ముగించుకుని వెళ్లే సమయంలో వ్యవహారం బయటపడడంతో గైనిక్ వార్డులోని సదరు సిబ్బంది హడావుడి చేశారు. అప్పటివరకు కనీసం తమ బాధ్యతలను కూడా నిర్వర్తించకుండా నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెలువత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇలాంటి ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నా దొంగతనాలు దోపిడీలు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వ్యవహారం రోజురోజుకు అధికమైంది. అయినా కూడా పట్టించుకునే నాథులు కరువయ్యారు. ఇక్కడి అధికార యంత్రాంగం కేవలం తమ నామమాత్రపు వ్యవహారంతో ఆసుపత్రిని భ్రష్టు పట్టిస్తున్నారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం





**రామగిరి మేజర్ న్యూస్:** గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది.రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సహకారంతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ముఖ్యంగా సిసి రోడ్ల నిర్మాణం మండలంలోని బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, కుంటిమద్ది పంచాయతీలో శరవేగంగా జరుగుతోంది.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రహదారులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తాయి. ఈ అభివృద్ధి పనుల వల్ల ప్రధాన ప్రయోజనాలు చాలా ఉన్నాయి.గ్రామాల్లో సిసి రోడ్ల వలనరవాణా సౌకర్యం సులభంగా ఉంటుంది, వర్షాకాలంలో మట్టి రోడ్లు బురదమయంగా మారి ప్రజలు పడే ఇబ్బందులు తప్పుతాయి. వాహనాల రాకపోకలు సులభతరం అవుతాయి.సిసి రోడ్ల వల్ల వీధుల్లో నీరు నిల్వ ఉండదు, దీనివల్ల దోమల వ్యాప్తి తగ్గి, గ్రామంలో ఆరోగ్యం, పరిశుభ్రత మెరుగుపడతాయి. అలాగే సాధారణ తారు రోడ్ల కంటే సిసి రోడ్లు ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయి మరియు నిర్వహణ ఖర్చు కూడా తక్కువ.రవాణా సౌకర్యం మెరుగుపడటం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది.పరిటాల సునీతమ్మ చొరవతోరాప్తాడు నియోజకవర్గంలో లేదా ఆమె ప్రాతినిధ్యం వహించే ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పట్ల ఆమె ప్రత్యేక దృష్టి సారించడం మనం చూస్తుంటాం.ప్రభుత్వం నుండి సిసి రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థల కోసం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రత్యేక చొరవతో, ప్రత్యేక నిధులు తీసుకురావడంలో రామగిరి మండలం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. ఈ సందర్భంగా రామగిరి ప్రజలు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పారదర్శక కొనుగోళ్లకు ప్రభుత్వం కట్టుబడి ఉంది-హరీష్ బాబు



**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** రైతుల కందుల కొనుగోలు సమస్యలు సాంకేతికంగా వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, రాష్ట్ర వైద్య ఉ ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు మంత్రి నియోజకవర్గ ఇన్?చార్జ్ హరీష్ బాబు బుధవారం ధర్మవరం మార్కెట్ యార్డ్?ను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్?లో ఉన్న రైతులతో నేరుగా మాట్లాడిన హరీష్ బాబు, కందుల కొనుగోలు ప్రక్రియ, మద్దతు ధర అమలు, తూకం విధానం, రవాణా తదితర అంశాలపై సమగ్రంగా వివరాలు తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా విన్న అనంతరం, ఎలాంటి అవకతవకలు లేకుండా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తిగా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ జరగాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులు తమ పంటను విక్రయించడంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా, తూకంలో న్యాయం జరిగేలా చూడాలని, అలాగే మద్దతు ధర పూర్తిస్థాయిలో అమలవ్వాలని హరీష్ బాబు అధికారులను హెచ్చరించారు. అవసరమైతే వెంటనే సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,.... ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల కష్టాన్ని అర్థం చేసుకొని, వారి పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. రైతుల శ్రమకు తగిన ఫలితం అందేలా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని తెలిపారు. గతంలో జరిగిన నిర్లక్ష్యానికి ఇకపై తావులేదని, రైతుల పక్షాన ప్రభుత్వం గట్టిగా నిలబడుతుందని పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో రైతుల హితమే ధ్యేయంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నామని హరీష్ బాబు తెలియజేశారు.

# ఉషమ్మ నీ అవినీతి చరిత్ర అందరికి తెలుసమ్మా

**ఉషమ్మ చిల్లర రాజకీయాలు మానుకో - కూటమి నేతలు ధ్వజం**
**మచ్చలేని నాయకురాలు మంత్రి సవితమ్మ అని వెల్లడి**

గోరంట్ల, మేజర్ న్యూస్ : ఉషమ్మ నీ అవినీతి చరిత్ర అందరికి తెలుసమ్మా అని మండల తెదేపా నాయకులు అన్నారు. గోరంట్ల పెద్ద చెరువు మట్టిని కూటమి పార్టీ నేతలు అక్రమంగా తరలిస్తున్నారు అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ విమర్శలు చేయడంతో స్థానిక తెదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహిస్తూ మట్టిని కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నారంటు ఉషమ్మ చిల్లర రాజకీయాలు చేస్తు ఉందని తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి పార్టీల నాయకులు ధ్వజమెత్తారు. వారు మాట్లాడుతూ గోరంట్ల పెద్ద చెరువులో మట్టిని అమ్ముకుంటున్నారు, కర్ణాటకకు తరలిస్తున్నారు మంత్రి సవితమ్మ అక్రమాలకు పాల్పడుతుంది అంటూ అంటూ వైకాపా నాయకురాలు ఉషమ్మ మచ్చలేని మా నాయకురాలు మంత్రి సవితమ్మపై లేనిపోని ఆరోపణలు చేయడాన్ని కూటమి నేతలు తీవ్రంగా ఖండించారు. సవితమ్మ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఉషమ్మకు కడుపు మంటతో సభ్యతను మరచి మంత్రి సవితమ్మను ఏకవచనంతో శంభోదించడం సారి కాదని వారు విమర్శలు చేశారు. ఉషమ్మ నీ అవినీతి చిట్టా నీ అక్రమాలు కళ్యాణదుర్గంలో అడిగితె ఊరువాడ కోడై కొస్తుందన్నారు. నీ బాగోతం మొత్తం ఒక్కొకటి బయట పెడతామని కూటమి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, జిల్లా జిల్లా కార్యదర్శి నరేష్, సర్పంచ్ సరోజ నాగేనాయక్, హస్తకళల రాష్ట్ర డైరెక్టర్ సోము శేఖర్, గిరిధర్ గౌడ్, అజ్మతుల్లా, బిజెపి లక్ష్మీనారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన జిల్లా కార్యదర్శి సురేష్, మండల కన్వీనర్ సంతోష, నిమ్మల శ్రీధర్, సహకార సంఘం అధ్యక్షులు పాలసముద్రం గౌనివారిపల్లి రవి మోహన్, బెల్లల చెరువు చంద్ర, ఉమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## 12వ పిఆర్సీ కమీషన్‌ను నియమించి

# 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి

**స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు**



**రొద్దం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి పన్నెండవ పిఆర్సీ కమీషన్ ను నియమించి ముప్పై శాతం మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు యంవి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కూల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదులో భాగంగా చోళేమర్రి, పెద్దమంతూరు, దొడగట్ట, పెద్దగువ్వలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ పదకొండవ పిఆర్సీ కాల పరిమితి 2023 జూన్ నాటికి ముగిసిందని జులై 1 2023 నుండి పన్నెండవ పిఆర్సీ అమలు కావాల్సి వుండగా రెండున్నర సంవత్సరాలు దాటినా నేటికీ కనీసం పిఆర్సీ కమీషన్ ను నియమించకపోవడంతో ఉద్యోగ ఉపాధ్యాయులు ఆర్థికంగా ఎంతో నష్ట పోతున్నారన్నారు. ఇప్పటికే మూడు డిఎ లు పెండింగ్ లో వున్నాయని జనవరి నుండి మరోక డిఎ ఇవ్వాల్సి వుంటుందని తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి సరెండర్ లీవ్ బిల్లులు చెల్లించలేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బోధనేతర పనుల వలన బోధనా సమయం వృధా అవుతున్నదని ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితం చేసినప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. టెట్ విషయంలో ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టెట్ మినహాయింపు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎ ఆదినారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాసిక అభ్యసవర్గ శిక్షణ శిబిరం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూదిలి వాండ్లపల్లిలో ఏకల్ అభియాన్ ఆచార్య మాతాజీలకు ఒకరోజు మాసిక అభ్యాస వర్గ శిక్షణా శిబిరం నిర్వహించడం జరిగింది. గోరంట్ల పెడబల్లి పుట్టపర్తి ఉపసంచ్ లలో గల ముప్పై గ్రామాల నుంచి ఏకల్ పాఠశాలల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి హాజరైనారు. వీరికి మన సంస్కృతి మన సాంప్రదాయం పట్ల సిలబస్ గురించి తెలపడం జరిగింది. ప్రాథమిక స్థాయి విద్యార్థిని విద్యార్థులకు ఆయా గ్రామాల్లో వీరు చదువుతో బాటు సంస్కార విద్యను నేర్పాలని అలాగే దేశ భక్తి దైవ భక్తి నైతిక విలువలతో కూడిన విద్యను ప్రాథమిక దశ నుంచే సాయంత్రం రెండు గంటల పాటు బోధించాలని తెలుపుతూ ఆచార్య మాతాజీలకు ఏకల్ అభియాన్ సంస్థ అందించిన యూనిఫాం చీరలను అధ్యక్షుల ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల సంచ్ అధ్యక్షులు నరెద్దుల రాజారెడ్డి, అంచల్ సాధక్ సుబ్బారాయుడు, సంచ్ సాధక్ రామ్మోహన్ రెడ్డి, గ్రామ ప్రముఖ్ రామకృష్ణ పాల్గొన్నారు.

# చింత తోపు వేలంపాటలో 80 వేలు ఆదాయం



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వలస గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి వీరకరియప్ప సమక్షంలో వలస చింత తోపు వేలంపాటను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వలస గ్రామానికి చెందిన దొడ్డ ఓబులప్ప గారి ఈరన్న 80 వేల రూపాయలకు వేలంపాటను దక్కించుకున్నారు. వలస చింత తోపు వేలంపాట ద్వారా 80వేలు గ్రామ పంచాయతీకి ఆదాయం చేకూరునట్లు గ్రామ కార్యదర్శి తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జితేంద్ర,మాజీ టిడిపి కన్వీనర్ శివరుద్రప్ప, అమరాపురం సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మాజీ సర్పంచులు చంద్రశేఖర్ గౌడ్, రాధాకృష్ణ, నాగేంద్రప్ప, చెరువు ఆయకట్టు ప్రెసిడెంట్ తిప్పేస్వామి, శివలింగప్ప, దాసే గౌడు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఎస్సైగా జి అపర్ణ ఎంపిక



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎంపీడీవో సాయి మనోహర్ సతీమణి జి అపర్ణ గ్రూప్-2 ఫలితాలలో ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయి మనోహర్ మాట్లాడుతూ అపర్ణ తన స్వశక్తితో, ఎటువంటి కోచింగ్ లేకుండా ఎంపిక కావడం శుభదాయకమని తెలిపారు. తనకు చదువు పట్ల అమితమైన గౌరవము, ప్రేమ ఉందని తెలిపారు. అందుకే తాను అనుకున్న దానిని సాధించడం జరిగిందని తెలిపారు. అనంతరం కార్యాలయ అధికారులు, సిబ్బంది, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, మీడియా మిత్రులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సబ్ యూనిట్ హెల్త్ అసిస్టెంట్లకు

# నెలవారి సమీక్ష సమావేశం



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం ప్రోగ్రాం ఆఫీసర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరమ్మ కాలనీలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఎన్ వి బి డి సి పి కళ్యాణదుర్గం యూనిట్ లో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్లు అందరికీ నెలవారి సమీక్ష సమావేశం జరిగింది. మలేరియా సబ్ యూనిట్ అధికారి తిరుపాలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గత నెలలో గ్రామాల్లో నమోదైన జ్వరం కేసులు, లార్వాల తొలగింపు కార్యక్రమం, పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకున్న చర్యలు తదితర అంశాలపై సచివాలయాల వారిగా ఆరా తీయడం జరిగింది. ప్రోగ్రాం అధికారి రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క హెల్త్ అసిస్టెంట్ వారి కేటాయించిన గ్రామాల్లో సీజనల్ వ్యాధులు అయిన మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, టైఫాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హెల్త్ అసిస్టెంట్స్ ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన గ్రామాలలో పర్యటిస్తూ జ్వరం కేసులు నమోదు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరించాలన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి తిరుపాలయ్య మాట్లాడుతూ ప్రతి హెల్త్ అసిస్టెంట్ ఎవరికైనా జ్వరం వచ్చిన వెంటనే రక్త పూతలు తీసి ఎమ్ యఫ్ రికార్డులో తప్పకుండా నమోదు చేసి సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలని, ల్యాబ్ టెక్నీషియన్ రక్త పూతకు సంబంధించిన స్లైడ్ తప్పకుండా పరీక్ష చేసి నివేదిక జిల్లా మలేరియా అధికారి కార్యాలయానికి పంపాలని తెలిపారు. అదేవిధంగా జ్వరాలు ప్రబలకుండా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. జ్వరం కేసులు నమోదైన వెంటనే ఆయా పంచాయతీ సెక్రెటరీ ద్వారా గ్రామంలో పారిశుద్ధ్య పనులు, యాంటీ లార్వా ఆపరేషన్స్ చేపట్టి జ్వరం కేసులు పునరావృతం కాకుండా ప్రజలలో అవగాహన కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ఇప్పటికే కళ్యాణదుర్గం పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ, గురుకుల, ఎస్సీ, బీసీ, కాలేజీ హాస్టళ్ళ గదులలో సంక్రాంతి సెలవులలో ఐఆర్ఎస్ ద్రావణాన్ని పిచికారి చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో కంబదూరు కుందుర్పి, శెట్టూరు, బ్రహ్మసముద్రం, ముద్దినాయనపల్లి, బెలుగుప్ప శ్రీరంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల హెల్త్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రక్కనే పేడ దిబ్బలు.. రావంటే రావా జబ్బులు



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం దర్గా, హోన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపల్లి, వన్నల్లి, గోవిందవాడ, కళ్ళు వల్లి, కందేపల్లి, సింగేపల్లి, దర్గా హోన్నూర్,ఈ గ్రామాలు రోడ్డు ప్రక్కనే పేడదిబ్బల వేయడంతో పలువురు రోగాలకు గురవుతున్నారు. సింగల్ రోడ్ లోనే పేడ దిబ్బలు రోడ్డుకు రెండు వైపుల వేయడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. దీంతో ఎదురుగా వస్తున్న వాహనాలు సైడ్ ఇవ్వడంలో రోడ్డు తక్కువగా ఉండడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ పేడ దిబ్బలు స్కూల్ పక్కనే ఉండడంతో విద్యార్థులు దుర్వాసనకు గురవుతున్నారు. ఇంటిలో ఉన్న చెత్త చెదర పేడ, పశువుల గంజు వేయడంతో దుర్వాసన కంపు కొడుతుంది. పంచాయతీ అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ఇష్టానుసారంగా చెత్తాచెదారం పారివేస్తున్నారు. దీంతో చుట్టుపక్కల ఇళ్లలో నివసిస్తున్న వారు అనారోగ్యం పాలవుతున్నారు. ఈ గ్రామాలలో ఇళ్ల ప్రక్కనే, రోడ్డు ప్రక్కన రాత్రిపూట మహిళలు మరుగుదొడ్లకు వెళ్లి అక్కడే లెట్రిన్ చేయడంతో దుర్వాసనతో వెదజల్లుతున్నది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# గ్రామీణ ఉపాధి హామీ చట్ట పునరుద్ధరణకు ఉద్యమం

### ఫిబ్రవరి 1 నుంచి 9వ తేదీ వరకు గ్రామాల్లో ప్రచారాలు, ఆందోళనలు

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి కేశవరెడ్డి



ఉరవకొండ, మేజర్ న్యూస్ ; గ్రామీణ ఉపాధి హామీ చట్ట పునరుద్ధరణకు సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం మరియు ఏపీ మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1 నుంచి 8 వరకు గ్రామాలలో ప్రచార ఆందోళనలు, ఫిబ్రవరి 9న ఏపీఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలని చేపడుతున్నట్లు సిపిఐ పార్టీ అనుబంధ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి కేశవరెడ్డి తెలిపారు. ఆందోళన కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను బుధవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు పార్వతీ ప్రసాద్, సిపిఐ పార్టీ తాలూకా కార్యదర్శి బి చెన్నరాయుడు, పార్టీ జిల్లా నాయకులు మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ దేశంలో వామపక్ష పార్టీల ఉద్యమాల కృషి వల్ల వలసలను నిరోధించడానికి పేదల కడుపు నింపడానికి 2005లో కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రూపకల్పన చేసిందన్నారు. దేశంలో 27 కోట్ల మంది కుటుంబాలకు ఈ చట్టం వల్ల ఉపాధి లభిస్తుందని అయితే ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా ప్రజల్లో పాతుకుపోయిన పేరును తొలగించి జి రామ్ జి ఉపాధి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం దుర్మార్గమైన చర్య అన్నారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన 2025 కొత్త గ్రామీణ ఉపాధి చట్టం పేదల పని హక్కును హరించి కార్పొరేట్లకు దోహదపడే విధంగా ఉందని కేశవరెడ్డి విమర్శించారు. 2005 మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టం వల్ల గ్రామీణ కూలీలకు పని భరోసా, మహిళలకు సమాన వేతనం, వలసల తగ్గింపు సాధ్యమైందని తెలిపారు. కొత్త చట్టంలో కేంద్రం వాటా తగ్గించి రాష్ట్రాలపై భారం మోపడం ద్వారా పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందన్నారు. జాబ్?కార్డుల రద్దు, ఆధార్–కేవైసీ పేరుతో కోట్లాది మంది కూలీలను పనుల నుంచి కుదించే ప్రక్రియను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. పేదల పథకంగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను పేదలందరూ కూడా ఐక్యంగా తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఆందోళన కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు వ్యవసాయ కూలీలు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా పార్టీ సహాయ కార్యదర్శి నాగేంద్ర, సుల్తాన్, పార్టీ నాయకులు రమణ, హసేన్ భాష, బసవరాజు, కృష్ణ, ప్రసాద్, వెంకటేశులు గన్నె మల్లేష్, మోహన్, మహిళా సమైక్య నాయకులు వనజాక్షి, నూర్జహాన్ బేగం, అశ్వత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా వ్యవసాయ అధికారి




కనేకల్లు, మేజర్ న్యూస్ : స్థానిక మండల వ్యవసాయ అధికారి వారి ఆధ్వర్యంలో మండలంలోని బ్రహ్మసముద్రం రైతు సేవ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి అయిన ఎం రవి బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాగంగా డిఏఓ మాట్లాడుతూ రైతులు యూరియా అధికంగా పంటల మీద వాడడం ద్వారా భూసారాన్ని తగ్గుతుంది కావున యూరియా వాడకాన్ని తగ్గించి అవసరం మేరకు మాత్రమే వాడాలని అలాగే పచ్చ రొట్టెలు వాడకం ద్వారా కూడా పంటలకు నత్రజని అందుతుందని చెప్పడం జరిగింది. అలాగే ప్రస్తుతం రబీ సీజన్లో పండించిన ప్రతి పంటను పరిశీలించి ఈ పంట నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా సాగులో ఉన్నటువంటి ప్రతి పంట వివరాలను ఈ పంటలో నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్ఎస్కె సిబ్బందిని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా రైతులు కూడా ఈ పంట నమోదు చేయించుకొని ఆర్ ఎస్ కే సిబ్బంది ద్వారా ఈ కేవైసీ కూడా తప్పకుండా చేపించుకోవాలని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి జగదీష్ బాబు మరియు ఆర్ఎస్కె సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు. అనంతరం కనేకల్ మండల కేంద్రంలో వ్యవసాయ ఓరి విత్తన ఉత్పత్తి కేంద్రం పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారం సహాయ సంచాలకులు నారాయణ నాయక్, వ్యవసాయ అధికారి మహేష్, విస్తరణ అధికారి మణికంఠ పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుడు హనుమంత రాయుడును పలకరించిన ఆచార్య స్వామి శ్రీనివాసులు



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అచ్చంపల్లి గ్రామానికి చెందిన గతంలో ఆర్డిటి టీచరుగా పనిచేసిన యు హనుమంత రాయుడు, గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న శ్రీ శ్రీ శ్రీ నివాసులు ఆచార్య వర్యులు స్వామి ఆయన స్వగ్రామానికి వెళ్లి ఆయన ను పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. శ్రీనివాసులు స్వామి మాట్లాడుతూ నా చిన్ననాటి గురువు యు హనుమంత రాయుడు అని తెలియజేశారు. మా గురువు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. శ్రీనివాస్ స్వామివారు ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తి పీఠాలు దర్శించిన మహా శివ భక్తుడు అని గ్రామస్తులు తెలిపారు.



## ఏపీపీఎస్సీ గ్రూప్ 2 లో విజయం సాధించిన ఎర్రబండ మర్రి స్వామి

కంబదూరు, మేజర్ న్యూస్ : గత రాత్రి ఏపీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాలలో కంబదూరు మండలం, ఎర్రబండ గ్రామానికి చెందిన గుజ్జల మర్రి స్వామి, అలివేలమ్మ దంపతులకు కల్గిన రాజశేఖర్ విజయం సాధించి, డీజీపీ కార్యాలయం నందు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగంను సాధించుకున్నారు. విషయం తెలుసుకున్న కంబదూరు మండల ఎరుకల సేవా సంఘం అధ్యక్షుడు ములకనూరు సుబ్బరాయుడు, అండేపల్లి నవీన్, ఎర్రబండ వెంకటేశులు తదితరులు ఆ గ్రామానికి వెళ్ళి దృశ్యాలువ కప్పి పూలమాల వేసి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉర్దూ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని జగతి పబ్లికేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన పుస్తకాలను, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా డాక్టర్స్ విభాగం అధ్యక్షుడు డాక్టర్ బొమ్మయ్య సాక్షి పేపర్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాసులు, సిబ్బంది రామాంజనేయులు బుధవారం కంబదూరు మండల కేంద్రంలోని పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం, విద్యార్థిని విద్యార్థులు అందరూ బాగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి మన పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సాక్షి పేపర్ ద్వారా ఉచితంగా జిల్లా స్థాయిలో ప్రచురించ పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ అమర్నాథ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మ రాజశేఖర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే

**రాజశేఖర్ మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటు - ఎమ్మెల్యే**

**కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు**



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : కొమ్మ రాజశేఖర్ కు ఎమ్మెల్యే సురేంద్రబాబు ఘన నివాళు లర్పించారు. కొమ్మా రమేష్ మరణ వార్త విని బెంగళూరు ప్రైవేట్ ఆసుపత్రిలో ఎమ్మెల్యే సురేంద్రబాబు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రాజశేఖర్ భౌతిక కాయనికి ఎమ్మెల్యే సురేంద్రబాబు ఘన నివాళులు అర్పించారు అనంతరం. ఎమ్మెల్యే సురేంద్ర బాబు మాట్లాడుతూ రాజశేఖర్ మరణం వారి కుటుంబంలో తీరని లోటుని, తెలుగుదేశం పార్టీ, కొమ్మ రాజశేఖర్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే సురేంద్రబాబు వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఎమ్మెల్యే సురేంద్రబాబును బెంగుళూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కొమ్మ రాజశేఖర్ కుటుంబ సభ్యులు చూసి కన్నీరు మున్నీరయ్యారు , వారు బాధను చూసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు భావోద్వేదానికి గురై వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్యే తెలిపారు.

## బొమ్మనహాళ్ తహసిల్దార్ కు రెవిన్యూ సిబ్బంది సన్మానం



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అనంతపురం పోలీస్ గ్రౌండ్లో జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ చేతుల మీదుగా బొమ్మనహాల్ మండల తహసిల్దార్ సి మునివేలు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా బొమ్మనహాళ్ మండల్ రెవిన్యూ సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించారు. తహసిల్దార్ మునివేలుకు పూలమాలవేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిటి రఘు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో సువార్త స్వస్థత మహాసభలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో కణేకల్లు క్రాస్ బేతని పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ. డా. అనంత్ కుమార్ ఆధ్వర్యంలో మొదటి రోజు బుధవారం సువార్త స్వస్థత మహాసభలు జరిగాయి. ఈ సభలకు జిల్లా కేంద్రం నుండే కాకుండా రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాలతో పాటు కర్నాటక, తెలంగాణా రాష్ట్రాల నుండి కూడా క్రైస్తవ సోదర, సోదరీమణులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యవర్తమానికులుగా నంద్యాల పట్టణంలోని యేసు కృప మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవ.డా. అందనం సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇంకా అనంతపురం జిల్లా అధ్యక్షులు రెవ. యెషయా, రెవ. ఆదం, రెవ. బసవరాజు, రెవ. థామస్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలతో కూడిన విధి నిర్వహణయే గుర్తింపు

**మండల విద్యాశాఖ అధికారులు వీరన్న, మల్లికార్జున**



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : ఉద్యోగి తన విధులను బాధ్యతగా భావించి తనకు కేటాయించిన విధులను నిర్వహించినప్పుడు తాను చేసిన సేవలకు అధికారుల గుర్తింపు, సమాజం యొక్క గుర్తింపు అనేది కచ్చితంగా ఉంటుందని, తన విధులను నిరంతరం బాధ్యతతో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అమరేష్ విధులు నిర్వహిస్తున్నందువల్లనే జిల్లాస్థాయిలో ఉత్తమ సిఆర్ఎంటిగా ఎంపిక చేయబడ్డారని మండల విద్యాశాఖ అధికారులు వీరన్న, మల్లికార్జున ఉద్దేహాల్ కాంప్లెక్స్ చైర్మన్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. మండలంలోని ఆయా పాఠశాలల నుండి జిల్లా రాష్ట్రస్థాయికి సరైన సమయంలో కేటాయించిన పనులను పూర్తి చేయడం నిరంతరం బాధ్యతగా భావించి తను విధులను నిర్వహిస్తున్న సమర్థుడు అమరేష్ అని మండల విద్యాశాఖ అధికారులు వీరన్న, మల్లికార్జున పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, అనిల్, నిమ్మల శ్రీనివాసులు, రాజ సూర్యుడు, మండలంలోని ఉపాధ్యాయ సంఘాల సభ్యులు ఆంజనేయులు, శరణప్ప, సాయిలీల, సూర్యుడు, సురేష్ కుమార్ రెడ్డి, ప్రహ్లాద, దేవ శిఖామణి మండలంలో నుండి నిరంతరం పాఠశాలల అభివృద్ధికి కావలసిన సమాచారాన్ని అందించడంతో ఈ సన్మాన కార్యక్రమంలో మండలంలోని ఆయా ఉపాధ్యాయ సంఘాల సభ్యులు యుటిఎఫ్ సభ్యులు ఏపీటీఎఫ్ సభ్యులు ఎస్టీయూ సభ్యులు, వైఎస్ఆర్ టిఏ యూనియన్ల బాధ్యులు, ఉపాధ్యాయులు వాణీశ్రీ, రామలింగాదేవి, నాగేంద్ర, వెంకట రాముడు, రాఘవేంద్ర, లక్ష్మీ నారాయణ, హేమలత, బ్రహ్మేశ్వరి, మనీ, మధు, మహబూబి, చంద్రశేఖర్, నగేష్, కుమార్ బాబు, తరుణ్, సావిత్రి, భాస్కర్ రావు, వెంకటేశులు, కార్యాలయ సిబ్బంది భాస్కర్, రామాంజనేయులు, మంజప్ప, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణులకు అడవులే ఆవాసం

**అడవులను - సంరక్షిద్దాం వన్యప్రాణులను కాపాడుదాం...**

**అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు**



**యాడికి, మేజర్ న్యూస్ :** మానవుని అనాలోచిత నిర్ణయాల వలన అడవికి నిప్పు రాజేయడం వలన అక్కడ నివసించే వన్యప్రాణులు, చెట్లు మాడి మసై మానవాళి మనుగడకు తీవ్ర నష్టాన్ని కలగజేస్తుందని అటవీ శాఖ అధికారి నారపరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధి కోనుప్పలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణ యందు సర్పంచ్ రామ లక్ష్మమ్మ ఆధ్వర్యంలో అడవులకు నిప్పు పెట్టడం వలన కలిగే వివిధ దుష్ఫలితాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు ఉండటం వలన చెట్ల నుండి వచ్చే ప్రాణవాయువు మానవాళికి ఆరోగ్యంతో పాటు స్వచ్ఛమైన గాలిని ఇస్తుందని, అక్కడ ఆవాసం ఏర్పరచుకొని వివిధ వన్యప్రాణులు జీవించడం, ఆ చెట్ల వలన సకాలంలో వర్షాలు కురవడంతో మానవాళికి కలిగే వివిధ సత్ఫలితాల గురించి ప్రజలకు విశదీకరించారు. రైతులు తాము పండించే పంటలపై వన్యప్రాణులు నష్టం కలగజేస్తే వాటికి అయ్యే ఖర్చును ప్రభుత్వం భరించేలా తగు చర్యలు తీసుకుంటుందని, నగరాలలో స్వచ్ఛమైన గాలి కోసం వేల రూపాయలు ఖర్చు చేస్తుండడం ప్రతి ఒక్కరూ గమనించాలని, సమృద్ధిగా ఉన్న చెట్లు, దట్టంగా ఉండే అడవుల నుండి వచ్చే స్వచ్ఛమైన గాలితో ప్రతి జీవి ఆరోగ్యంగా జీవిస్తుందని, అందులో మానవుడు కూడా ఉండడం విశేషమని ఆయన అన్నారు. అనాలోచితంగా అడవులకు నిప్పు పెట్టడం చట్టరీత్యా నేరమని, ప్రమాదవశాత్తు నిప్పు రగిలితే వెంటనే ఆర్పే ప్రయత్నం చేయాలని, తమకు తగు సమాచారం అందజేయాలని, వారికి తగిన పారితోషికం అందజేస్తామని ఆయన అన్నారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ పథకం కింద వన్య ప్రాణుల దాహార్తిని తీర్చేందుకు నీటి కుంటలు ఏర్పాటు చేయనున్నట్లు, ఈ కార్యక్రమం స్థానికుల సహాయ సహకారాలతో నిర్వహిస్తామని తమకు ప్రజలు సహకరించాలని ఆయన పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారికే రామలక్ష్మమ్మ, అటవి శాఖ సిబ్బంది చంద్రశేఖర్ రామాంజనేయులు, ప్రతాప్ తిమ్మప్ప, రామాంజనేయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా పేద కుటుంబాలకు ఊరట

**- చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అత్యవసర సమయాల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుంటున్న పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పెద్ద ఊరట కలిగిస్తాయని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని తన స్వగృహంలో బుధవారం నియోజకవర్గ వ్యాప్తంగా 45 మందికి మంజూరైన రూ.22.87 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల పాలనలో రాయదుర్గం నియోజకవర్గంలో 255 మందికి రూ.1.90 కోట్ల చెక్కులను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు బండి క్రిష్ణమూర్తి, రాయదుర్గం, కణేకల్లు మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, వన్నారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు లాలెప్ప, కార్పొరేషన్ డైరెక్టర్లు ఉప్పర ఆనంద్, పురుషోత్తం, నాగల్లి రాజు, వీరేష్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

**ఎంపీడీవో విజయసింహారెడ్డి**



కనేకల్లు, మేజర్ న్యూస్ : పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యమైంది గా ఉండాలని ఎంపీడీవో విజయసింహారెడ్డి మిడ్ డే మీల్స్ వారికి తెలియజేశారు. కనేకల్లు మండల పరిషత్ కార్యాలయం లో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, మిడ్ డే మీల్ ఏజెన్సీ వారితో బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని పాఠశాలలలో నిర్వహిస్తున్న మిడ్ డే మీల్ తయారు పై కొన్ని సలహాలు హెచ్చరికలు మరియు తగు సూచనలు అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బ్రహ్మయ్య ఏజెన్సీ వారికి మరియు హెచ్ఎం లకు హెచ్చరికలు ఇస్తూ వంట చేయడానికి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. నాణ్యమైన సరుకులు కూరగాయలు వాడాలని ఆదేశించారు. నాణ్యమైన మరువైన కోడి గుడ్లను విద్యార్థులకు అందించాలని సూచించారు. తాజా కాయగూరలు వాడాలని. ఏవైనా సమస్యలు ఉంటే వంట చేసేవారు వెంటనే హెచ్ఎం లకు ఫిర్యాదు చేయాలన్నారు. మరియు ఎంపిడిఓ విజయ సింహా రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు పెట్టే ఆహారం విషయంలో అందరు తప్పక పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే వంట చేసేటప్పుడు కూరగాయలను బాగా శుభ్రం చేసి వాడాలని మంచి రుచి శుచి పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మన్న, భవాని శంకర్ మరియు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మిడ్ డే మీల్ ఏజెన్సీ వారు పాల్గొన్నారు.




### దశలవారి ఉద్యమం
# విజయవంతం చేయాలి.. ఎస్టియు

ఎన్.పికుంట, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ రంగ విద్యా రంగం సమ స్యల పరిష్కారం కోసం ఎస్టియు నిర్వ హిస్తున్న దశలవారి ఉద్యమాన్ని జిల్లా అధ్యక్షులు హరి రెడ్డి రాష్ట్ర కౌన్సిలర్ జో హార్ బుధవారం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశా ల,గూటిబైలు పాఠశాల నందు ఎస్ టియు ఉద్యమ కార్యా చరణ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలవేళ ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్లకు ఇచ్చిన హామీలు రెండున్నర సంవత్సరాల దాటిన నేటికి కార్యాచరణకు నోచుకోలేదని తెలి పారు. రాష్ట్ర ఉపా ధ్యాయ సంఘం దశల వారి ఉద్యమం కార్యా చరణకు పిలుపు నిచ్చిందని తెలిపారు. ఇప్పటికే పిఆర్సి కాల యాపన జరిగిందని గుర్తు చేశారు. తక్షణం నియమించాలని కోరారు ఉద్యోగులకు తక్షణం మధ్యంతర భృతి ప్రకటించి అని డిమాండ్ చేశారు ఉద్యోగులకు రావా ల్సిన ఆర్థిక బకాయిలు చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పోరా టాలు ఉధృతం చేస్తా మని తెలిపారు. ఈ నెల 30వ తేదీన ప్రతి తాసిల్దార్ కార్యాల యం వినతి పత్రం సమర్పిస్తామన్నారు. ఫిబ్రవరి 25వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు శాంత మ్మ జిల్లా ఉపాధ్య క్షులు రామాంజ నేయులు, సందీప్, శివయ్య, మురళి, వెంకటరామిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జోహార్ తదితరులు పాల్గొన్నారు.

### టిడిపి సీనియర్ నాయకుడు మృతి

అమడగూరు, మేజర్ న్యూస్ :
మండల కేంద్రంలో మహ్మదాబాద్ పంచా యతీ నిలువరాతిపల్లికి చెందిన టిడిపి పార్టీ సీనియర్ నాయకులు డీలర్ నారాయణస్వామి మృతి చెందారు. తెలుగుదేశం పార్టీకి గత 30 సంవత్సరాల నుండి పార్టీకి సేవలు అందిస్తూ ఎన్నో పదవులు పొందుతూ పార్టీకి ఎన్నో సేవలు అందించాడని టిడిపి మాజీ మండల కన్వీనర్ కమ్మల సుబ్బ య్య తెలిపారు. పార్టీ కి చేసిన కృషి ఎంతో అమూల్యమైనదని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండ్ ప్రెసిడెం ట్ శేషు, జనసేన సింగల్ ప్రెసిడెంట్ కమ్మల నరేష్ టీఎన్ ఎస్ఎఫ్ నాయకులు రామాంజులు, కందుకూరుపల్లి టైలర్ రమణ, పెద్దన్నయ్య, కాకడ, ఉత్తప్ప, జెకె పల్లి చిన్నప్ప, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు నివాళు లర్పించారు.

### ఘనంగా దుద్దుకుంట అపర్ణ రెడ్డి
# పుట్టినరోజు వేడుకలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సతీమణి అపర్ణ రెడ్డి పుట్టినరోజు వేడుకలను బుధవారం స్థానిక వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చిట్టి బాల ఆదినారాయణ రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోరకల రమణ ఆధ్వర్యం లో నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి నాయకులు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ దుద్దు కుంట అపర్ణ రెడ్డి దుద్దుకుంట ఫౌండేషన్ తరపున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలు నాయకులు, కార్యకర్తలు మధ్యలో ఉన్నారన్నారు. భర్తకు తోడుగా అనేక సేవ సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం తో పాటు ప్రజల సమస్యలు తెలుసు కొని తన వంతు పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాజేంద్ర నాయక్, తిరుపాల్ రెడ్డి, డివిరాజు, నాగరాజు నాయుడు, చంద్రహాస్ రెడ్డి, టి. నరసింహులు, మాధవరెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఏ. శంకర, శ్రీనివా సులు, పురుషోత్తం రెడ్డి, బయారెడ్డి, సర్పంచులు బొజ్జే నాయక్, కుల్లాయప్ప, లింగమూర్తి, ప్రసాద్, నాయకులు రమేష్ యాదవ్, టైల్స్ శీనా నాయక్, మోదీనమ్మ, అనితమ్మ, జయమ్మ, శ్యామలమ్మ, మహేష్ నాయక్, శ్రీనివాసులు మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



### రైతులకు సకాలంలో
# నాణ్యమైన సేవలు అందాలి

– జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కృష్ణయ్య

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ మార్గాన్ని దేశాలు సూచనల మేరకు రైతాంగ పంట సాగుకు అవసరమైన ఎరువులు విత్తనాలు క్రిమిసంహారక మందులు, సాగుపై సలహాలు, సూచనలు వంటి సేవలు సకాలంలో అందించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి కృష్ణయ్య సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని రెండు కందుల కొనుగోలు కేంద్రాలను, మలక వేముల క్రాస్ లోని ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఖరీఫ్ సీజన్లో కంది పంట సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ ద్వారా కంది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ సూచనల మేరకు కంది సాగు చేసిన రైతులందరూ కొనుగోలు కేంద్రాల్లో తమ పంటలను విక్రయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే రబీ సీజన్లో సాగు చేసిన పంటను ఈ క్రాప్ ద్వారా సక్ర మంగా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం మలక వేముల క్రాస్ లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాలలోని రికార్డులు, స్టాక్ ను పరిశీలించారు. దుకాణదారులు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, రికార్డులలో నమోదైన దానికి ఉన్న స్టాకు కు వ్యత్యాసాలు గుర్తించిన ఘటన చర్యలు తీసుకుంటామన్నారు. యూరియా పంపిణీ సక్రమంగా ఇవ్వాలని సూచించారు. రికార్డులు సక్రమంగా లేని దుకాణాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించా చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రవీంద్ర, బీహెచ్ ఏ ప్రియాంక, వి ఏ ఏ జహీర్, నాగరాజు, అనిల్, పలువురు రైతులు పాల్గొన్నారు.



### ట్రేల్లిస్ స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై
# ప్రత్యక్ష అవగాహన

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.అనంతపురం జిల్లా కేంద్రంలోని ట్రేల్లిస్ స్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రత మిషన్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ట్రాఫిక్ సీఐ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక క్లాక్ టవర్ కూడలి వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను క్లాక్ టవర్ కూడలి వద్దకు తీసుకువచ్చి, పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో ట్రాఫిక్ నియమాలు, ట్రాఫిక్ సంకేతాలు, ట్రాఫిక్ గుర్తుల గురించి క్షుణ్ణంగా వివరించారు. వాహనాలు ఎలా కదలాలి, పాదచారులు ఎలా రోడ్డు దాటాలి అనే అంశాలను ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులను డ్రైవింగ్ లైసెన్స్ పాఠశాల వద్దకు తీసుకువెళ్లి, డ్రైవింగ్ లైసెన్స్ ఎలా జారీ చేస్తారు, దానికి అవసరమైన పత్రాలు ఏమిటి అనే విషయాలను వివరించారు. అలాగే రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ప్రాథమిక చికిత్స ఎలా చేయాలి అనే అంశాలపై కూడా సవివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నియమాలు పాటించే అలవాటు పెంచుకుంటే భవిష్యత్తులో ప్రమాదాలను గణనీయంగా నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు




### ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామి
# ఆధ్వర్యంలో వేదాంత సభ

– పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు, భక్తులు

మడకశిర, మేజర్ న్యూస్: నియోజకవర్గ పరిధిలోని కర్ణాటక ప్రాంతం పావగడ తాలూకా బెల్లిబట్ల గ్రామంలో ప్రముఖ వాస్తు పండిట్, శ్రీ భూమానంద ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు ధనుంజయ స్వామి ఆధ్వర్యంలో వేదాంత సభను అదేవిధంగా కదురప్ప స్వామి ఆరాధన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ధనుంజయ స్వామీతో పాటు 18 మంది గురువులకు పాదపూజ కార్యక్రమాన్ని భక్తాదులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ధనుంజయ స్వామి మాట్లాడుతూ, వేదాంతాలు, ఆధ్యాత్మికత, దైవచింతన, గురువులను గౌరవించడం వంటి అంశాలపై స్వామీజీ భక్తాదులకు వివరించారు. శివానంద కదురప్ప స్వామిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని భక్తి భావాలను పెంచుకొని ధర్మ మార్గంలో నడవాలని స్వామీజీ భక్తాదులకు సూచించారు. అనంతరం గురువులకు పాదపూజ, మహా మంగళహారతిని ఇచ్చి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో 18 గురువులు, శిష్య బృందం, పెద్ద ఎత్తున భక్తాదులు ప్రజలు పాల్గొన్నారు. అనంతరం ధనుంజయ స్వామి గారి అధ్యక్షతన జరిగిన వేదాంతసభ అందులో పాల్గొన్న వేలాది ప్రజలు భక్తాదులు



# ఆర్పీలకు ట్యాబ్లు పంపిణీ

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : పెనుకొండ పట్టణంలో మహిళా సాధికారత దిశగా మహిళా ఆర్పీలు, అనిమేట ర్లతో కీలక సమా వేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలలో పెనుకొండ శాసన సభ్యులు, మంత్రి సవితమ్మ సూచనల మేరకు నిర్వహించడం జరిగింది. పెనుకొండ పట్టణం లోని తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యాల యంలో అన్నా క్యాంటీన్ కార్యా లయం సమీపంలో మహిళా ఆర్పీలతో సమావేశం,వెలుగు కార్యాలయంలో మహిళా అనిమేటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశాల్లో స్థానిక నాయకులు, మహిళా సంఘాల నాయకులు, మహిళా ఆర్పీలు పాల్గొని,మహిళల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ పథకాల అమలు, మహిళల ఆర్థిక స్వావలంబన వంటి అంశాలపై విస్తృతంగా చర్చిం చారు.ఈ కార్యక్రమంలో మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు పాల్గొని, పెనుకొండ పట్టణంలోని మహిళా ఆర్పీలకు ట్యాబ్ ?లను పంపిణీ చేశారు. ఇది మహిళలు సాంకేతికంగా మరింత బలోపేతం కావడానికి దోహదపడుతుందని నాయకులు పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడాలని లక్ష్యంతో ఇలాంటి సమావేశాలు ఎంతో ఉపయోగకరమని, అలాగే జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలకు సూపర్ సిక్స్ పథకాల అమలు ద్వారా వార్డు స్థాయి నుంచి సర్పంచ్, ఎంపీ వరకు అనేక రాజకీయ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కేవలం పదవులకే పరిమితం కాకుండా, సామాజిక మార్పులో చురుకైన భాగస్వాములుగా నిలవాలని మహిళలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, చంద్ర కాంతమ్మ, టిడిపి పట్టణ కన్వీనర్ శ్రీరాములు,మాజీ జెడ్పిటిసి నారాయణస్వామి, ఏ పి ఎం రాజు,ద్వారా రామాంజనేయులు, సాయి ప్రసాద్, లక్ష్మీదేవమ్మ, మరియు పట్టణ మహిళా కార్యకర్తలు, నాయకురాళ్లు పాల్గొన్నారు



ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులే

# నాకు స్ఫూర్తి

ఎంపిపిఎస్ ఉపాధ్యాయురాలు గీతావాణి



**శెట్టూరు మేజర్ న్యూస్ :** అక్షరాలు నేర్పడమే కాదు, ఆ అక్షరాలు నేర్చుకునే విద్యార్థుల ఆరోగ్యం, సౌకర్యం కూడా ముఖ్యమేనని నిరూపించారు లక్ష్మంపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు గీతావాణి సరైన వసతులు లేక చెట్ల కింద మధ్యాహ్న భోజనం చేస్తూ ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల కష్టాలను చూసి ఆమె చలించిపోయారు. ఆ సమస్యకు పరిష్కారంగా పాఠశాలలో ఒక చక్కని డైనింగ్ ఏరియాను ఏర్పాటు చేసి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.

**ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులే నాకు స్ఫూర్తి -సంకల్పం - సహకారం**

గీతావాణి కేవలం సమస్యను గుర్తించడమే కాకుండా, దానికి పరిష్కారాన్ని వెతికారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ స్ఫూర్తితో 2025-26 విద్యాసంవత్సరపు 5వ తరగతి విద్యార్థుల గుర్తుగా ఏదైనా శాశ్వత ప్రయోజనం చేకూర్చాలని ఆమె నిర్ణయించుకున్నారు. మండల విద్యాశాఖ అధికారుల నుండి ముందస్తు అనుమతి తీసుకున్నారు.తోటి ఉపాధ్యాయుల సలహాలతో, 5వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక, శ్రమ సహకారంతో ముందుకు సాగారు. సంక్రాంతి సెలవులను సైతం లెక్కచేయకుండా, పాఠశాల ఆయా సహాయంతో రేకుల షెడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా, ఈ నిర్మాణానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులను ఎంఈఓ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఒక ఉపాధ్యాయురాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, సమాజాన్ని భాగస్వామ్యం చేస్తూ పాఠశాల అభివృద్ధికి తోడ్పడటం పట్ల ఎంఈఓ తోటి ఉపాధ్యాయులు గీతావాణి ని ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు."విద్యార్థులు దుమ్ము, ధూళి, కాకుల ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా కూర్చుని భోజనం చేస్తుంటే కలిగే తృప్తి వెలకట్టలేనిది. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నా కృతజ్ఞతలు." - . గీతావాణి, ఉపాధ్యాయురాలు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చేతులు కలిపితే అద్భుతాలు సృష్టించవచ్చని గీతావాణి నిరూపించారు.



## పర్యావరణ ప్రేమికునికి ఘనసన్మానం

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం పట్టణంలోని తమ్మినేని అశోక్ ను అభినందించిన పర్యావరణ వేత్త భాస్కర్ నాయుడు దేశంలోనే రెండో కరువు జిల్లా దేశంలోనే అతి తక్కువ వర్షపాతం కలిగినది ఈ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ గొప్ప సేవగా అభివర్ణిస్తారు. తమ్మినేని అశోక్ కు పర్యావరణం పరిరక్షణపై ఎంతో మక్కువ అది గమనించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ సంస్థ సభ్యులు సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ధ్రువకుమార్ రాజేష్ నాగేంద్ర సతీష్ మరియు పర్యావరణ వేత్త భాస్కర్ నాయుడు కలిసి జ్ఞాపిక,మొక్కను అందజేసి ఘనంగా సన్మానించారు ఇలాంటి వారి వల్ల కూడా ప్రకృతి సంరక్షణ జరుగుతోందని కొనియాడారు. ఇలాగే జిల్లావ్యాప్తంగా ప్రకృతి పరిరక్షణకు ఎవరు సహకరించినా, సేవ చేసినా సన్మానిస్తామని విజ్ఞులైన వారు పర్యావరణ పరిరక్షణకు ముందుకు రావాలని కోరారు.

యూరప్ యూనియన్ వాణిజ్య ఒప్పందం

# రద్దు చేయాలి



**కదిరి, మేజర్ న్యూస్ :** భారతదేశానికి యూరప్ యూనియన్ వాణిజ్య ఒప్పందం రద్దు హానికరమని ఒప్పందం రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని జ్యోతిరావు పూలే సర్కిల్లో సిపిఎం సత్యసాయి జిల్లా కమిటీ చేపట్టిన నిరసనలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాం భూపాల్ మాట్లాడుతూ భారతదేశం యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారతదేశానికి నష్టమ న్నారు. ఒప్పందం యొక్క నిబంధనల ప్రకారం యూరోపియన్ యూనియన్ నుంచి దిగుమతి అయ్యే ఉత్పత్తుల పై భారత్ లో టారిఫ్ లు రద్దు చేయడమో లేదా తగ్గించడమో జరుగుతుందన్నారు. దీని మూలంగా మనదేశంలోని ఆటోమొబైల్స్, ఫార్మాస్యూటికల్స్, ఆహార ఉత్పత్తులు తీవ్రంగా ప్రభావితం అవుతాయన్నారు. దీని పర్యవసానంగా కార్మికులు, రైతులు, సామాన్యుల జీవన ఉపాధి దెబ్బతింటుందని తెలిపారు. భారత్-ఈయూ మధ్య జరిగిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు జి.ఎల్ నరసింహులు, జంగాలపల్లి పెద్దన్న, హరి, దిల్షాద్, జడ్పీ శ్రీనివాసులు, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, జగన్మోహన్, స్థానిక నాయకులు బాబ్ జాన్, సాంబశివ, ముస్తాక్, రామ్మోహన్, శాంతి భాయి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## సెల్ ఫోన్ దొంగలను అరెస్టు చేసిన రైల్వే పోలీసులు

**అనంతపురం, మేజర్ న్యూస్ జనవరి 28:** వ్యసనాలకు అలవాటు పడి రైళ్లలో సెల్ ఫోన్లు దొంగతనాలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసిన అనంతపురము రైల్వే పోలీసులు. . ముత్తరాసి వెంకటేష్, వయస్సు 32 సం.లు, తండ్రి నాగరాజు, ఎర్రమల్లేపల్లి గ్రామం, పల్లూరు పోస్ట్, కంబదూరు మండలం, అనంతపురం జిల్లా, రాయచోటి మణికంఠ ఆచారి, వయస్సు-35 దివంగత రాయచోటి , జయనగర్ కాలనీ, ఎల్లనూరు రోడ్డు, తాడిపత్రి, అనంతపురం జిల్లా, రైళ్లలో ప్రయాణిస్తూ ఆదమరచి నిద్రపోతున్న వారి నుంచి సెల్ ఫోన్లు దొంగతనాలు చేసి వాటిని గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మి వచ్చిన డబ్బులతో మద్యం సేవించడం, సిగరెట్ త్రాగడం, జల్సాలు చేయడం వంటివి చేస్తున్నారు. వీరిని అనంతపురం గవర్నమెంట్ రైల్వే పోలీస్ మరియు అనంతపురం రైల్వే ప్రొటెక్షన్ ఫోర్సు ఎస్ ఐ కె.వెంకటేసులు, .సుధాకర రావు అనంతపురము, నాగేశ్వర రావు, ధర్మవరం, రఫీ, రంగయ్య దామోదర్ ధనరాజ్ .సుధాకర్ ఎఎ/హ్రాఫ్/ అనంతపురము, , ఆర్.పి.సి 1771 .సురేష్ లతో కలసి కాపు కాచి, ఈ రోజు అనంతపురం రైల్వే స్టేషన్ లో ప్లాట్ ఫారం నెంబర్ 4 లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుంచి 19 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నాము. కావున రైళ్లలో ప్రయాణించు ప్రయాణికులు వారి యొక్క సెల్ ఫోన్లు మరియు సామాన్లను జాగ్రత్తగా వుంచుకొనవలసినదిగా అనంతపురం రైల్వే పోలీసు స్టేషన్ కె.వెంకటేసులు కోరడమైనది.

## సచివాలయ ఉద్యోగులపై ఎమ్మెల్యే కూన రవికుమార్ వ్యాఖ్యలు సరైంది కాదు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సచివాలయ ఉద్యోగులు, సచివాలయాలను దరిద్రాలయాలనీ శ్రీకాకుళం ఎమ్మెల్యే కూన రవికుమార్ వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని.. ఆర్ఈఎఫ్ జిల్లా అధ్యక్షులు ముత్యాల రాజ్ విమర్శించారు. బుధవారం నగరంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగుల కు గౌరవ స్థానం ఇస్తుంటే ... శ్రీకాకుళం ఎమ్మెల్యే మాత్రం దుర్భాషలాడడం ఉద్యోగులను ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడడం సబబు కాదన్నారు. ప్రభుత్వంలో సచివాలయ ఉద్యోగులు ఒక భాగం నిత్యం ప్రజలకు సేవలందిస్తున్న ఉద్యోగులను ఇంత దారుణంగా దుర్భాషలాడడం చట్ట ప్రకారం నేరమే ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకెళ్లాం ఆరేండ్లుగా నోషనల్ ఇంక్రిమెంట్లు పెండింగ్లో ఉన్నాయి, డీఏలు పెండింగ్లో ఉన్నాయి, సీనియారిటీ లిస్టు పెండింగ్లో ఉంది, ఐ ఆర్ పెండింగ్ లో ఉంది, పిఆర్సి పెండింగ్ లో ఉంది, వారానికి ఒక్కరు చొప్పున గుండెపోటుతో తీవ్రమైన పని ఒత్తిడితో పిట్టల రాలిపోతున్న సచివాలయం ఉద్యోగులు మీ కంటికి కనబడడం లేదా ఈరోజు ఉద్యోగులు అంటే అంత చులకన భావమా ఇది ఎంతవరకు సబుగో మీరే ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఇ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, రాయలసీమ అధ్యక్షుడు ఆదినారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వనరుల అభివృద్ధి కార్యక్రమం పై ఉపాధి హామీ సిబ్బందికి శిక్షణ




**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల స్థాయిలో ఉమ్మడి వనరులు అభివృద్ధి కార్యక్రమం పై ఉపాధి హామీ సిబ్బందికి శిక్షణ కార్యక్రమ నిర్వహించారు.ఉమ్మడి వనరులు,పునరుద్ధరణ,జీవ వైవిధ్య పరిరక్షణ ప్రాజెక్టు అమలులో భాగంగా ఉపాధి హామీ సిబ్బందికి మండల స్థాయిలో ఉమ్మడి వనరుల అభివృద్ధి పైన ఒక్క రోజు ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఐటిసి,వైడిఓ సంస్థ వారి అనుసంధానంతో ఏర్పాటు చేయడం జరిగింది. శిక్షణా కార్యక్రమంలో మండలంనకు సంబంధించిన ఉమ్మడి వనరుల గ్రామాలలో, గుర్తించిన ఉమ్మడి వనరుల్లో 2025-26 సంవత్సరంనకు సంబంధించి వర్క్ ప్లానింగ్లో డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ లో పొందుపరిచిన వర్క్ పొందు పరచడంపై సమావేశంలో చర్చించారు. ఉమ్మడి వనరుల అభివృద్ధి సంరక్షణ ప్రస్తుతం ఎంత అవసరమని ప్రకృతిలో అనేక మార్పులు సంభవించుకుంటున్న సందర్భంగా ప్రకృతిని రక్షించుకొని జీవజాతిని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఇప్పటివరకు ఆరు మండలాలో ఉమ్మడి వనరుల్లో నిర్వహించినటువంటి అభివృద్ధి కార్యక్రమాల పైన సమగ్ర సమాచారం డీటెయిల్స్ రిపోర్ట్ ఉపాధి సిబ్బందికి ఎన్ఆర్ఎం వర్క్ వివరాలు వారికి తెలియపరిచారు. ప్రాజెక్టు అమలులో భాగంగా జిల్లా స్థాయిలో పూర్తి సహాయసహకారాలు అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, ఏపీఓ భాగ్య లక్ష్మీ,ఈసీ దామోదర్ ,వైడీఓ ప్రాజెక్టు మేనేజర్ పీయస్ నాయుడు,కళ్యాణ్ ,ఐటిసి ప్రాజెక్టు ఇంజనీర్ శ్వేత,క్రాంతి,సాద్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ రంగారెడ్డి, విశ్వేశ్వర,దామోదర,ఉపాధిహామి టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ కాపునాడు అధ్యక్షులుగా తోట ఓబులేష్



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గ కాపునాడు అధ్యక్షులుగా జనసేన పార్టీకి చెందిన శింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేష్ ని ఎంపిక చేశారు.ఈ సందర్భంగా తోట ఓబులేష్ మాట్లాడుతూ రాయలసీమ జోనల్ అధ్యక్షులు పూల పాండు రంగయ్య,జిల్లా అధ్యక్షులు రాపా ధనుంజయ్ నాపై నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పగించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఎల్లవేళలా కృషి చేస్తానని తెలియజేశారు.



# జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు ఆకస్మిక ఈ క్రాప్ట్ పంట తనిఖీ..

**కూడేరు మేజర్ న్యూస్:-** సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ డి ఏ , అనంతపురం అల్తాఫ్ అలీఖాన్ కుడేరు మండలం పరిధిలోని పి.నారాయణపురం, తిమ్మాపురం గ్రామాలలో,ఈ క్రాప్ బుకింగ్?పై అకస్మాత్తు తనిఖీ నిర్వహించారు. రైతు పొలాలను సందర్శించి పంటల స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగారైతు సేవా కేంద్రం సిబ్బందితోఈ క్రాప్ బుకింగ్ పురోగతి, ఆపైమ్స్ యాప్ వినియోగం, ఈపీఎఫ్ ఆర్ నమోదు, రైతు ఐడి కేటాయింపు అంశాలను సమీక్షించి, ఖచ్చితమైన డేటా నమోదు చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి రైతును తప్పనిసరిగా ఏ పీఎఫ్ ఆర్ పోర్టల్?లో నమోదు చేయాలని ఆదేశించారు. రైతులతో మాట్లాడిన,ఏ డి ఏ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందాలంటే ఈక్రాప్ బుకింగ్ ఏ పి ఎఫ్ ఆర్,నమోదు అత్యంత కీలకమని పేర్కొంటూ, ముందస్తు సమాచారం లేకుండా మళ్లీ అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఏ ఈ ఓ,కె. దిలీప్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు వి ఏ ఏరాజ్?కుమార్, ఎం. జయప్రకాశ్ నారాయణ పాల్గొన్నారు. అదేవిధంగా, మండల వ్యవసాయ అధికారి ఎం ఏ ఓ శుభకర్ అంతరగంగ గ్రామం యందు నిర్వహించిన పొలంపిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ రైతులు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ కు ఘన సన్మానం

**మడకశిర, మేజర్ న్యూస్:** వైయస్ఆర్సీపీ పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ను కోడికొండ చెకపోస్ట్ వద్ద బుధవారం రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు ఆమెకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమితులైన నీలకంఠాపురం తిప్పేస్వామికి ఆమె శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పరిగి మండల కన్వీనర్ నరసి సింహమూర్తి,మడకశిర తాలూకా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు నరసింహ,గౌడనహల్లి సర్పంచ్ పుట్టమ్మ హనుమంతు గౌడ,వైయస్ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, సోషల్ మీడియా కోకన్వీనర్ ధను, నర్సే గౌడ్, వైఎస్ఆర్ సీపీ నాయకులు రఘునాథ్, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం...



**లేపాక్షి మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై చోళసముద్రం టోల్ ప్లాజా వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా రూరల్ సీఐ జనార్ధన్ వాహనదారులతో మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని , అలాంటప్పుడే రోడ్డు ప్రమాదాల ను అరికట్టవచ్చని తెలిపారు, అదేవిధంగా ప్రతి ఒక్కరూ లైసెన్స్ ను తప్పనిసరిగా పొందాలని సూచించారు.

## ప్రముఖ సినీ నటుడు నరేష్‌ను సన్మానించిన పోతరాజు ప్రసాద్



**హిందూపురం మేజర్ న్యూస్ :-** మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు పోతరాజు ప్రసాద్, చైర్మన్ దేవాగం శంకరప్ప బుధవారం ప్రముఖ బహుభాషా నటుడు వీకే నరేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరేష్ కు వారు శాలువాతో ఘనంగా సన్మానించారు.సినిమా రంగంలో నరేష్ అందిస్తున్న సేవలను, నటనను ఈ సందర్భంగా ప్రసాద్ కొనియాడారు. ఈ కలయిక లో పలు సామాజిక అంశాల పట్ల కూడా వారు చర్చించుకోవడం జరిగింది. అదేవిధంగా ఈ నెల 26 వ తేదీన స్థానిక కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో ఒక యువతి తన అద్భుతమైన గాత్రం తో అందరినీ అలరించింది. ఆమె ప్రతిభను గుర్తించిన ప్రసాద్ ఆమెను అభినందించారు.చిన్న వయసులోనే ఇంతటి అద్భుతమైన ప్రతిభ కనబరిచినందుకు ప్రోత్సాహకంగా ఆయన రూ. 1,116 నగదును బహుమతిగా అందజేశారు. కళాకారులను ప్రోత్సహించడం మనందరి బాధ్యతని, భవిష్యత్తులో ఆమె మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ క్రమంలో రమేష్ , పులకుంట వాల్మీకి సీను తదితరులు పాల్గొన్నారు.



## జీవకోటి మనుగడకు వృక్షాలే మూలం

### -ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

**కనగానిపల్లి మేజర్ న్యూస్ :** జీవకోటి మనుగడకు వృక్షాలే మూలమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంఈఓ లు అరుణమ్మ శ్రీదేవిలు సూచించారు . బుధవారం మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ వేమారెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓ లు అరుణమ్మ , శ్రీదేవి లు హాజరై మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి నీరు పోసి వాటిని సంరక్షించాలని ఇలా గ్రామాల్లో కూడా ఇంటి వద్ద పరిసరాల్లో మొక్కలు విరివిగా నాటి సంరక్షించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది చంద్రశేఖర్ ,మురళీకృష్ణ, శ్రీదేవి, రాధమ్మ ,రామన్న రాజేష్, నారాయణస్వామి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలి

### – డిఎల్ డివో విజయ్ కుమార్ రెడ్డి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు ఇంటింటి చెత్త సేకరణలో తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా పక్కాగా చేపట్టాలని అనంతపురం డి ఎల్ డి ఓ విజయ్ కుమార్ రెడ్డి సూచించారు. బుధవారం ఆయన అనంతపురం రూరల్ మండలం ఉప్పర పల్లి గ్రామ పంచాయతీలో ఇంటి ఇంటి చెత్త సేకరణ, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డి ఎల్ డి ఓ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి రోజు చెత్త ను తడి చెత్త పొడి చెత్త వేరు చేసి వర్మీ తయారు చేయాలని క్లాప్ మిత్రాలకు సూచించారు. ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ పన్నులు , స్వామిత్వ సర్వే లను అన్ని కూడా వెంటనే పంచాయతీ అభివృద్ధి అధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్, పంచాయతీ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్ శివ, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్.. ప్రాణాలకు రక్షణ



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** రహదారి భద్రత పై ఆటోల ద్వారా మరియు పోస్టల్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై ఆంజనేయులు బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అలాగే ప్రైవేట్ వాహనాలు నడిపే డ్రైవర్లు మరియు సీట్ బెల్ట్ ఉన్న ప్రతి ఒక్కరు సీట్ బెల్ట్ ధరించాలని డ్రైవర్ డ్రంక్ అండ్ డ్రైవ్ కు దూరంగా ఉండాలని అలాగే రహదారి సూచనలను పాటించి ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలంటూ ఆయన ప్రజలకు సూచించారు. ఆటోల ద్వారా ప్రతి గ్రామంలో రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు అలాగే ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయాలతో పాటు జమీందారు మోహన్ నబి రసూల్ మరియు కానిస్టేబుల్ రామాంజి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన ఉద్దేశం



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించటమే రోడ్డు సేఫ్టీ యొక్క ప్రధాన ఉద్దేశం అని గుంతకల్ వన్ టౌన్ సిఐ మనోహర్ అన్నారు. 37 వ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా గుంతకల్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో రోడ్డు సేఫ్టీ మిషన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం దీని ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలు, గాయాలు తగ్గించడం, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించేలా ప్రజలను ప్రోత్సహించడం. అంతేకాకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం పై చర్యలు, మద్యం సేవించి వాహనం నడపడం పై నియంత్రణ, ఓవర్లోడింగ్ పై చర్యలు, రోడ్డు మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి చేయడం, ప్రమాదకర మలుపులు, బ్లాక్ స్పాట్స్ వద్ద వాహనదారులను అప్రమత్తం చేయడం, సైన్ బోర్డులు, జీబ్రా క్రాసింగ్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం రోడ్డు సేఫ్టీ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ వన్ టౌన్ యస్సై కళ్యాణ్, సిబ్బంది నాగేశ్వర్ రావు, యల్లప్ప, హరీ, కుళ్లాయిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన నారాయణ నాయక్... గ్రామస్తులు సన్మానం

**నల్లమాడ ,మేజర్ న్యూస్ :** పట్టుదల ఉంటే ఏదైనా సాధించ వచ్చని నిరూపించాడు మండల వాసి. ప్రస్తుత పంచాయతీ సెక్రటరీ నారాయణ నాయక్ గ్రూప్ 2 పరీక్ష రాసి అందులో విజయం సాధించి ఎక్సైజ్ ఎస్సైగా ఉద్యోగం సాధించిన తాండా వాసుకి మండలం లోని కుటాలపల్లి తండాలో బుధవారం గ్రామ స్తులు ఐక్యతతో ఉద్యోగం సాధించిన నారాయణ కుటుంబ సభ్యులను పూల మాలలు వేసి ఘనంగా దృశ్యాలు వులతో సత్కరించారు. జీవితంలో నారాయణ నాయక్ మరిన్ని ఉన్నత పదవులు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.



## అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ తో పర్యవేక్షణ



**లేపాక్షి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ మద్యాన్ని అరికట్టేందుకు పోలీసులు డ్రోన్?లతో పరిశీలన నిర్వహించారు.లేపాక్షి మండలంలోని అటవీ, పరిసర ప్రాంతాల్లో భద్రతా చర్యలను బలోపేతం చేసేందుకు హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ, సిబ్బందితో కలిసి డ్రోన్?ల ద్వారా అనుమానాస్పద స్థలాలు, మార్గాలు, చెరువులను రికార్డు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై కూడా నిఘా పెట్టారు.సిఐ జనార్ధన్ మాట్లాడుతూ “ఇటువంటి పర్యవేక్షణలు నేరాలను అరికడతాయని అన్నారు.




## ఘనంగా పశు వైద్య ఆరోగ్య శిబిరాలు

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:-** మండల పరిధిలోని పాలవాయి, మానిరేవు గ్రామాల్లో బుధవారం వైద్యులు మంజునాథ్ ఆధ్వర్యంలో పశు వైద్య ఆరోగ్య శిబిరాలు ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాలకు ఉరవకొండ డిప్యూటీ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి, కళ్యాణదుర్గం అసిస్టెంట్ డైరెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శిబిరాలను అధికారులు పర్యవేక్షించి, పశువులకు వస్తున్న వివిధ రోగాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై క్రింది స్థాయి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా గొర్రెలు, మేకలు, ఆవులు, గేదెలకు వచ్చే సీజనల్ వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించారు. ఎండాకాలంలో పశువులు వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తగిన మేత, నీటి వసతులపై రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ఇలాంటి శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.



## బిజెపి నాయకులు శ్రీనివాసులు అనారోగ్యంతో మృతి

**హిందూపురం మేజర్ న్యూస్:** - రూరల్ మండలం కిరికెర గ్రామపంచాయతీ వీవర్స్ కాలనీ వాసి , బిజెపి సీనియర్ నాయకులు , ఓబిసి మోర్చా, మాజీ జిల్లా కోశాధికారి ఎస్ హెచ్ శ్రీనివాసులు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన పార్థివదేహానికి భారతీయ జనతా పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగినది .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి ప్రజలకు చేనేత కార్మికులకు వీవర్స్ కాలనీ లో ఏ సమస్య వచ్చినా పార్టీ తరపున నేనున్నానంటూ ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించడానికి నిరంతరం అలుపెరగని పోరాటం చేసిన శ్రీనివాసులు ఇక మనతో లేరన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నాము, ఆయన లేని లోటు ఎవరు తీర్చలేనిది, ఇటువంటి గొప్ప నాయకుడు మా పార్టీ కోల్పోవడం చాలా బాధాకరం ,వారు చేసిన పోరాటాలు వీవర్స్ కాలనీ ప్రజలు , భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలియజేశారు. వారి కుటుంబానికి భవిష్యత్తులో పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ రాక

**నార్పల మేజర్ న్యూస్:** మండలంలోని స్థానిక వెంకటేశ్వర స్వామి టెంపుల్ లోని సిమెంట్ రోడ్ ప్రారంభం, విద్యుత్ కార్యాలయం ప్రారంభం, వినాయక స్వామి దేవాలయంలో కమిటీ సమావేశం, హిందూ స్మశాన వాటికలో ప్రహరీ గోడ ప్రారంభం,పలు అభివృద్ధి కార్యక్రమాలకు చేపడుతున్నట్లు ఎంపీడీవో మమతా దేవి తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా శుక్రవారం శింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణిశ్రీ వస్తున్నట్లు తెలిపారు.ఈ ఏర్పాట్లను ఎంపీడీవో మమతా దేవి, డిప్యూటీ ఎంపిడిఓ శ్యామలతో కలసి పర్యటించు ఆ ప్రాంతాలను పరిశీలించారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా చేపట్టవలసిన పారిశుధ్య పనులను, తగిన ఏర్పాట్లను చేయాలని అధికారులను ఎం పి డి ఓ మమతా దేవి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగేశ్వరరావు ,యం. పి. టీ. సి. శంకర్ యాదవ్, స్వచ్ఛంద సేవకార్యకర్త శివ తదితరులు పాల్గొన్నారు.



### కేంద్ర బిజెపి ప్రభుత్వం నిరంకుశ

# చట్టాలను రద్దు చేయాలి

**– సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్**

**కదిరి, మేజర్ న్యూస్:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంకుశ చట్టాలని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5న శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని మండల కార్యాలయాల వద్ద ధర్నాలు జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ పలుపునిచ్చారు. బుధవారంశ్రీ సత్యసాయి జిల్లా సిపిఎం కార్యాలయం లో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వి బి జి రాంజీ, విద్యుత్ చట్టాల సవరణ, లేబర్ కోడ్స్, సీడ్ బిల్లు, మినీ అణు విద్యుత్ ప్లాంట్ల వలన కార్పొరేట్ కంపెనీలకు లాభాలు, ప్రజలపై భారాలు పడతాయని విమర్శించారు. నిరంకుశ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ జనవరి 30న గ్రామా ల్లో ప్రతిజ్ఞలు, సంతకాల సేకరణ. ఫిబ్రవరి 2న సచివాలయాల కు వినతి పత్రాలు ఇవ్వాలని, ఫిబ్రవరి 5న అన్ని మండలాల్లో ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వి బి జీ రాం జీతో ప్రజలకు తీవ్ర హాని జరుగుతుందని, కేంద్రం తనకు నచ్చిన రాష్ట్రాలకు నిధులు ఇచ్చుకునే విధంగా చట్టంలో మార్పులు చేసిందని, పని దినాల్లోనూ కోత పెట్టిందన్నారు. చట్టం అమల్లోకి వస్తే రాష్ట్రాలు అప్పులు పాలవుతాయని, కొత్త పథకం వల్ల దేశంలో సామాజిక న్యాయం పూర్తిగా దెబ్బతిని దళితులు, పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ చట్టానికి సవరణలు చేయడం ద్వారా పేదలకు అందే క్రాస్ సబ్సిడీ రద్దవుతుం దని, పేదలపై మోయలేని భారం పడుతుందని తెలి పారు. వీటితోపాటు ఏప్రిల్ ఒకటో తేదీ నుండి లేబర్ కోడ్లు అమల్లోకి వస్తాయని చెబుతున్నారని, దీనివల్ల కార్మికులకు కనీస హక్కులు



తోపాటు సమ్మె హక్కు నూ కోల్పోతారని, ఎనిమిది గంటల పని విధానం రద్దు అవుతుందన్నారు. యూనియన్లు కోసం కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కు లన్నీ నిర్వీర్యం అవుతాయని తెలిపారు. ప్రమాదక రమైన మినీ న్యూ క్లియర్ ప్లాంట్లను విదేశీ వ్యక్తులు నేరుగా ఏర్పాటు చేసుకునేలా బిల్లు తెస్తున్నారని వాటిలో ప్రమాదం జరిగి నష్టం వాటిల్లితే దానికి వారు బాధ్యత వహించారని, ప్లాంటు రేడియేషన్ ప్రాణ నష్టానికి కూడా విదేశీ వ్యక్తుల బాధ్యత లేని విధంగా చట్టాలు ఉన్నాయని తెలిపారు, సీడ్ బిల్లు వల్ల మోన్ శాంటో, కార్గిల్ వంటి సంస్థలకు లాభాలు వస్తాయని, వ్యవ సాయం దెబ్బతిని పోతుందని హెచ్చరించారు. ఇటువంటి చట్టాలను అత్యంత వేగంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమల్లోకి తెస్తుందని వీటిని సిపిఎం వ్యతిరేకిస్తున్నదని, ప్రజలను చైతన్యం చేసేందుకు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తామని తెలిపారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదన్నారు. జిల్లా కార్యదర్శి సి.రామక్రిష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశం లో జిల్లా కమిటీ సభ్యులు జడ్పీ శ్రీనివాసులు, జిఎల్ నర్సింలు, హరి, జంగాలపల్లి పెద్దన్న, లక్ష్మీనారాయణ, దిల్షాద్, ప్రవీణ్, కుమార్ ,జగన్మోహన్ స్థానిక నాయకులు సాంబశివ ,బాబ్జాన్, రామ్మోహన్, ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేక ఉపాధ్యాయులకు

# పే స్కేల్ అమలు చేయాలి

**–నోబుల్ టీచర్స్ అసోసియేషన్‌కు వినతి**

**తనకల్లు, మేజర్ న్యూస్:** సమగ్ర శిక్షా పథకంలో ప్రత్యేక ఉపాధ్యాయులకు స్కేళ్లు అమలు చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద బుధవారం నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుశివశంకర్?కు ప్రత్యేక ఉపాధ్యా యులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి జీవో నెం.13 ప్రకారం శాశ్వత ఉపాధ్యాయులగా అమలు చేస్తూ, పూర్తిస్థాయి పే స్కేలు అందించాలన్నారు. ప్రస్తుతం ఏపీ ఆర్?పీ ఎస్--2022 ప్రకారం అమల్లో ఉన్న 5వ వేతన స్కేళ్లను తమకు కూడా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇతర రాష్ట్రాల్లో ఇదే విధంగా కాంట్రాక్టు ప్రత్యేక ఉపాధ్యాయులకు పూర్తిస్థాయి వేతన స్కేళ్లు అమలు చేస్తున్న నేపథ్యంలో, ఈ రాష్ట్రంలో కూడా ప్రభుత్వ అమలు చేయాలని అభ్యర్థించారు. ఆర్థికంగా



కుటుంబ పోషణ కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వినతి పత్రం స్వీకరించిన జిల్లా అధ్యక్షుడు శివశంకర్ మాట్లాడుతూ, ప్రత్యేక ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నివేదికలు పంపించి పరిష్కార దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేక ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధనకు సంఘం అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీకృష్ణ, నరసింహులు, వినయ్, ప్రకాష్, సి ఆర్ పి శంకర తదితరులు పాల్గొన్నారు.

### దినసరి కూలీ కుటుంబాల నుంచి

# వచ్చిన గ్రూప్-2 విజేతలు





**అనంతపురం, మేజర్ న్యూస్ జనవరి 28:** పేదరికంలో పుట్టిన కలలు, దినసరి కూలీల చెమటతో సాగిన చదువు, ఎన్నో ఏళ్ల నిరంతర పోరాటం…ఈ అన్నింటినీ అధిగమించి ఏపీ గ్రూప్--2 పరీక్షలో విజయం సాధించి డిప్యూటీ తహసీల్దార్, ఎక్సైజ్ సబ్ ఇన్?స్పెక్టర్?గా ఎంపికయ్యారు ఇద్దరు బావ--బావమరుదులు. వీరి జీవన ప్రయాణం నేడు గ్రామీణ, గిరిజన యువతకు ఒక వెలుగురేఖగా నిలుస్తోంది.

**డిప్యూటీ తహసీల్దార్ శివ ప్రసాద్ నాయక్ సొంతూరు:** గోరంట్ల మండలం, బీ.ఎన్. తండా. శివ ప్రసాద్ నాయక్ తండ్రి లక్ష్మి రామ్ నాయక్, తల్లి ప్రమీల బాయ్ -- ఇద్దరూ దినసరి కూలీలుగా పనిచేస్తూ తమ కుమారుడిని చదివించారు. పూరి గుడిసెలో జీవనం సాగించినా, చదువే భవిష్యత్తు అని నమ్మి తమ శ్రమను పిల్లల విద్యకే అంకితం చేశారు.2014లో ఎస్?జీటీగా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సేవ ప్రారంభించిన శివ ప్రసాద్ నాయక్,2021లో ఎస్?ఏగా ప్రమోషన్ పొంది అనంతపూర్ ప్రభుత్వ హైస్కూల్?లో విధులు నిర్వహించారు.ప్రస్తుతం రాయదుర్గం ప్రాంతంలో సేవలందిస్తూ, విద్యాబోధనతో పాటు దాదాపు 8 సంవత్సరాల పాటు గ్రూప్--2 కోసం నిరంతరంగా కఠిన సాధన చేశారు. ఆ దీర్ఘకాల కృషికి ఫలితంగా డిప్యూటీ తహసీల్దార్?గా ఎంపికయ్యారు.

**ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ -- గంగాధర్ నాయక్ సొంతూరు:** రాయదుర్గం మండలం, మల్లాపురం తండా.

గంగాధర్ నాయక్ తండ్రి శంకర్ నాయక్, తల్లి జయ భాయ్ -- వీరిరువురూ దినసరి కూలీలే. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగిన గంగాధర్ నాయక్ ప్రస్తుతం రాయదుర్గం ఫైర్ స్టేషన్?లో ఫైర్ కానిస్టేబుల్?గా విధులు నిర్వహిస్తున్నారు.కఠినమైన డ్యూటీ సమయాల మధ్య కూడా చదువును వదలకుండా, శివ ప్రసాద్ నాయక్?తో కలిసి గ్రూప్--2కు సిద్ధమై, చివరకు ఎక్సైజ్ సబ్ ఇన్?స్పెక్టర్ పోస్టుకు ఎంపికయ్యారు.తల్లిదండ్రుల త్యాగం, గురువుల మార్గనిర్దేశం, పరస్పర స్నేహం-- బంధం కలిసి వీరి విజయానికి బలంగా నిలిచాయి. “పరిస్థితులు కాదు… పట్టుదలే భవిష్యత్తును నిర్ణయిస్తుంది” అన్న సత్యాన్ని వీరి జీవితం స్పష్టంగా నిరూపిస్తోంది. ఈ విజయం వారి కుటుంబాలకు గర్వకారణంగా నిలవడమే కాకుండా, గోరంట్ల మండలం, రాయదుర్గం ప్రాంతాల యువతకు గొప్ప ప్రేరణగా మారింది. పూరి గుడిసె నుండీ పాలనా వ్యవస్థ వరకు చేరిన వీరి కథ నేటి సమాజానికి ఒక జీవంత పాఠం.ఈ సందర్భంగా బంధుమిత్రులు, గ్రామస్తులు, సహోద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.



## గోపాల్ నాయక్‌కు ట్రాఫిక్ సూపర్వైజర్‌గా పదోన్నతి

**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి ఆర్టీసీ డిపో నందు అసిస్టెంట్ డిపో క్లర్క్ గా పనిచేయుచున్న బుక్కే గోపాల్ నాయక్ కు ట్రాఫిక్ సూపర్వైజర్ గ్రేడ్ 3 గా పదోన్నతి కల్పించి, కదిరి డిపో కు కేటాయించారు. ఈ మేరకు బుధవారం రీజినల్ మేనేజరు శ్రీలక్ష్మీ, పర్సనల్ ఆఫీసర్ చంద్రాయుడు ఉత్తర్వులు చేశారు. 2007 లో యాక్సిడెంట్ లో కాళ్ళు విరిగి, రెండు సంవత్సరాల తదుపరి కోలుకుని, కండక్టరు గా అన్ ఫిట్ కాబడి, తదుపరి పోరాటం వలన ఎడిసి పోస్ట్ సాధించిన గోపాల్ కు నేడు తదుపరి పదోన్నతి రావడం, కదిరి డిపోకు ఇవ్వడం పట్ల నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు ఎన్.వి.రమణ, హరి మోహన్, బైరిశెట్టి, జీవ్లానాయక్,గనే నాయక్, బాలు నాయక్, రవి నాయక్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



## చిలమత్తూరు తహసీల్దార్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు

**చిలమత్తూరు మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండల నూతన తహసీల్దార్?ను బీజేపీ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు. మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి తహసీల్దార్ కార్యాలయం సమన్వయంతో పనిచేయాలని బీజేపీ నాయకులు కోరారు. ముఖ్యంగా భూ సమస్యలు, రేషన్ కార్డులు, ఆధార్ సవరణలు, వంటి అంశాల్లో వేగంగా సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సక్రమంగా చేరేలా కృషి చేస్తామని, కార్యాలయానికి వచ్చే ప్రతి వ్యక్తిని గౌరవంతో చూసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బి.శ్రీనివాసులు, జిల్లా మాజీ యువమోర్చ అధ్యక్షులు రవితేజ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా సెక్రటరీ డి. వరలక్ష్మి , మహిళా మోర్చా రాష్ట్ర నాయకలు స్వాతి రాజ్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు రామలక్ష్మి, ఎస్. లక్ష్మీనారాయణప్ప, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి. వెంకట్, మండల ఉపాధ్యక్షులు నాగమణి ,రామకృష్ణారెడ్డి, పూజారి హంపన్న, గోవిందప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకృష్ణదేవరాయ జయంతి

### కదం తొక్కిన బలిజలు



**కుందుర్పి (మేజర్ న్యూస్)** మండలపరిధిలోని బండమీదపల్లిలో శ్రీకృష్ణదేవరాయజయంతి వేడుకలు కన్నులపండుగ నిర్వహించారు. బలిజలకుల దైవం శ్రీకృష్ణదేవరాయ జయంతి వేడుకలను బుధవారం ఉదయం బండమీదపల్లిలో అంగరంగ వైభవంగా,ఉత్సాహంగా రాయలవారి కీర్తిప్రతిష్టలకు తగ్గట్టుగా నిర్వహించారు. పండుగవాతావరణంలో నిర్వహించుకున్న జయంతి వేడుకల్లో బలిజ మహిళలంద రూ ఒకేరంగు దుస్తులుధరించి పాల్గొనడం ప్రత్యేకఆకర్షణగా నిలిచింది. వందలాది మహిళ లు పూర్ణకుంబలతో శ్రీకృష్ణ దేవరాయచిత్రపటం ఊరేగింపుతో ఆంజనేయ స్వామిదేవాలయం వరకు ర్యాలీగావెళ్లారు. అక్కడ ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం పలువురు బలిజ సంఘంనాయకులు మాట్లాడు తూ బలిజకుల ప్రత్యేకతను, శ్రీకృష్ణదేవరాయ సేవలను ఆయన తెలివితేటలను కొనియాడారు అనంతరం ఉచిత అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో బండమీదపల్లి బలిజ కులస్తులందరూ వందల సంఖ్యలో పాల్గొన్నారు.



## లేబర్ కమిషనర్ కు స్కీం వర్కర్ల సమ్మె నోటీసు అందజేత

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న దేశవ్యాప్త చేపడుతున్న సమ్మె పురస్కరించుకొని సిఐటియు ఆధ్వర్యంలో స్కీం వర్కర్లు, ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న వర్కర్లతో కలిసి బుధవారం జిల్లా లేబర్ కమిషనర్ లక్ష్మీనరసింహకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం స్మార్ట్ కిచెన్లుగా మార్చే ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని వివోఏ మెప్మా ఆర్ పి లకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు అమలు చేయాలని ఆశా వర్కర్లకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని డిమాండ్ల పరిష్కారం కోసం చేపడుతున్న సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం నాగమణి, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు చంద్ర, ప్రసాద్, సాయి, వెంకట్ నారాయణ, ఇస్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుని కలిసిన కాయల అనిల్ యాదవ్




**శింగనమల,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని అనంతపురం జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శింగనమల మండలం పెద్దమట్లగొంధి గ్రామానికి చెందిన కాయల అనిల్ కుమార్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది .ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గంతో పాటు అనంతపురం జిల్లా వ్యాప్తంగా టిడిపి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అదేవిధంగా ప్రతి టిడిపి నాయకుడికి మరియు కార్యకర్తలకు,ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని అనిల్ కుమార్ యాదవ్ కు సీఎం చంద్రబాబు సూచించడం జరిగింది.

## దుష్ప్రచారాలకు భయపడే ప్రసక్తే లేదు..

- వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి..
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.



**మడకశిర, మేజర్ న్యూస్:** వైకాపా నాయకులు సోషల్ మీడియాలో తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని వాటికి భయపడే ప్రసక్తే లేదని శ్రీ సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 45 సంవత్సరాలుగా మడకశిర ప్రాంతం వెనుకబడిందని, ఎటువంటి అభివృద్ధికి నోచకుండా వెనుకబడిన ప్రాంతంగా మిగిలిపోయిందన్నారు.,గత వైకాపా ప్రభుత్వ పాలనలో నాయకులు నియోజకవర్గ అభివృద్ధి ని పూర్తిగా గాలికి వదిలేసారన్నారు. 2024 ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో నియోజకవర్గ ఎమ్మెల్యేగా నన్ను ఎన్నుకోబడినప్పటి నుండి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతూ, ప్రజలకోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టానన్నారు. అయినప్పటికీ సాక్షి ఛానల్ లోనూ మరియు వైఎస్ఆర్ పార్టీ అధికారిక వెబ్సైట్లోనూ తనను విమర్శిస్తున్నా రంటూ తనపై దుష్ప్రచారాలను చేయడం బాధాకరమన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి వైయస్సార్ పార్టీ మడకశిర ప్రాంతానికి ఎటువంటి అభివృద్ధి చేయకుండా నేడు నాపై ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు.. తాను ప్రజాప్రతినిధిగా ఎన్నుకోబడినప్పటి నుంచి 18 నెలలుగా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని, కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా నాయకులు తనపై నిందలు వేస్తున్నారని ఆయన మండిపడ్డాడు. తనపై వేసిన నిందలు నిరూపణ కొరకై ఎటువంటి బహిరంగ చర్చలకైనా తాను సిద్ధమని దమ్ము, ధైర్యము ఉంటే మీరు సిద్ధమా అని వైకాపా నాయకులకు ఆయన సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్ ఒక విజన్ కలిగిన వ్యక్తులని, ఆ విజన్ ప్రకారమే మేము నడుచుకుంటున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలకు కావలసిన సదుపాయ వనరులను,పెట్టుబడులను,అభివృద్ధిని కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వైకాపాకు 11ఎమ్మెల్యే సీట్లు ఇచ్చి అసెంబ్లీ లో రాష్ట్ర ప్రజలు కూర్చోబెడితే మీరు ప్రజా సమస్యల పట్ల ఎటువంటి శ్రద్ధ చూపక, అసెంబ్లీలో చర్చలకు రాకుండా కేవలం జీతభత్యాలను మాత్రమే అనుభవిస్తున్న మీరు మా పార్టీ అధినేతను కించపరచి మాట్లాడటం సరికాదని ఆయన వైకాపా నాయకులను హెచ్చరించారు.



## పారిశుద్ధ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**రాప్తాడు మేజర్ న్యూస్ :** రాప్తాడు పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు పంచాయతీ కార్మికులను గత మూడు రోజుల క్రితం తొలగించారని వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు నాయకులు పోతులయ్య రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు వారి హక్కుల గురించి మాట్లాడితే విధుల నుండి తొలగించడం ఎంతవరకు సమంజసం అని తొలగించిన పారిశుద్ధ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే జిల్లాలోనే కార్మికులందరినీ కలుపుకొని కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతలక్ష్మీ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణ నష్టాన్ని తగ్గించడమే లక్ష్యంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారని, ఈ కార్యక్రమంలో ఇటుకలపల్లి ఎస్ ఐ శ్రీ విజయ్ కుమార్ గారు పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా. కుటాల శ్రీనివాసులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి రోడ్డు భద్రతపై అవగాహన కలిగి వుండాలని, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా తల గాయాల నుండి రక్షణ పొందవచ్చని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడటం వల్ల దృష్టి రోడ్డుపై ఉండకపోవడం కారణంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, అతి వేగంతోను మరియు మద్యం సేవించి వాహనాలను నడపరాదని, వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబందలను పాటించాలని ఒక్క క్షణం నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం అధికారి టి. మనోహర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ను తప్పనిసరిగా వాడాలని, పాదాచారులు కూడా రోడ్డును దాటేటప్పుడు జీబ్రాక్రాసింగ్ ఉన్న చోటునే దాటాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇటుకలపల్లి ఎస్ ఐ శ్రీ విజయ్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డా. కుటాల శ్రీనివాసులు, కళాశాల జాతీయ సేవా పథకం అధికారి టి. మనోహర్, విభాగాధిపతులు, ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు ఎస్ టి యు స్టడీ మెటీరియల్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** పదవ తరగతిలో మెరుగైన మార్కులు సాధించడానికి ఎస్ టి యు రాష్ట్ర అకడమిక్ కమిటీ రూపొందించిన పదవ తరగతి విద్యార్థుల కోసం పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను బీసీ మరియు ఎస్సీ హాస్టల్ విద్యార్థులు అయిన 100 మంది బాలికలకు ఏడి మునీర్ ఖాన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మునీర్ ఖాన్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించడానికి నిష్ణాతుల చేత తయారు చేయబడిన ఈ స్టడీ మెటీరియల్ ని బాగా ఉపయోగించుకుని మంచి ఫలితాలతో,రాష్ట్రంలోనే 10వ తరగతి ఉత్తీర్ణతలో మొదటి స్థానంలో నిలవాలని కోరారు. ఈ సందర్భంగా స్టడీ మెటీరియల్ దాత అయిన కే పాండు రంగయ్య శెట్టి విశ్రాంత టీచర్ ని ఎడి 1 ఘనంగా సన్మానించారు. ఎస్ టి యు అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ బి.ఫణి భూషణ్, సీనియర్ నాయకులు జనార్ధన్, మాట్లాడుతూ.. ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,గత సంవత్సరం ఈ స్టడీ మెటీరియల్ లో దాదాపుగా ఎక్కువ ప్రశ్నలు రావడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ఈ సంవత్సరం మార్చిలో జరగబోయే ఎస్ ఎస్ సి పరీక్షల్లో కూడా ఎక్కువ శాతం ప్రశ్నలు ఈ యొక్క స్టడీ మెటీరియల్ నుండీ వస్తాయని విద్యార్థులు వీటిని చక్కగా సాధన చేసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్ టి యు నగర ప్రధాన కార్యదర్శి కె. మల్లికార్జున బీసీ మరియు ఎస్సీ హాస్టల్ వార్డెన్స్ వై మాధవి లత,కె.అనిత పాల్గొన్నారు.



## రామయ్య తాత గుడి వద్ద భాగవత పారాయణం

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని మట్లగొంది గ్రామం వద్ద వెలసిన శ్రీ అవధూత రామయ్య తాత ఆశ్రమంలో భాగవత పారాయణం చేపడుతున్నారు. ఈనెల 28 నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు ఏడు రోజులు పాటు ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి సాయంకాలం 6 గంటల వరకు భగవద్గీత పారాయణం మేలుకొలుపు పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రామయ్య తాత భక్తాదులు తెలియజేశారు. భాగవత సప్తహ కార్యక్రమానికి భాగవత భక్త సికామణులతో భాగవత పారాయణం 7 రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు విజయవంతంగా నిర్వహించడంతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భాగవత పారాయణ కార్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని రామయ్య తాత భక్తాదులు కోరుతున్నారు.

## మాల ధారణ భక్తులకు దుప్పట్లు పంపిణీ..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్స్ నిర్మలమురళి ఆధ్వర్యంలో మాల ధారణ స్వాములకు దుప్పట్లు, టవల్స్, వాటర్ బాటిల్స్ పండ్లు, దక్షిణ అందించారు. ట్రస్ట్ సభ్యులు కల్లుమడి రవీంద్రనాథ్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. బుధవారం ఆదర్శనగర్ లోని పుట్టినిల్లు ఆశ్రమంలో దాదాపు 25 మంది మాలాధారణ శివ స్వాములకు గత రెండు రోజుల నుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జగదీష్ శివ స్వామి, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ విద్యార్థుల బస్సుకు అగ్ని ప్రమాదం

**పుట్లూరు,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండల కేంద్రంలో ప్రైవేట్ స్కూల్ విద్యార్థుల బస్సుకు అగ్ని ప్రమాదం జరిగింది. పుట్లూరు నుంచి కడవకల్లుకు వెళుతుండగా బస్సులో మంటలు చెలరేగడం జరిగింది. అప్రమత్తమైన డ్రైవర్ విద్యార్థులను బస్సు దింపి వేయడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో విద్యార్థులు ప్రమాదం నుండి బయటపడగా పుట్లూరు శ్రీ రామ గ్లోబల్ స్కూల్ కు చెందిన బస్సు పూర్తిగా దగ్ధమైంది. దీంతో ప్రమాద వివరాలను విద్యాశాఖ అధికారులు అడిగి తెలుసు కోవడం జరిగింది.



### గంజాయికి వ్యతిరేకంగా సైకిల్ యాత్ర

## పోస్టర్‌లు ఆవిష్కరణ

**ఎస్ ఎఫ్ ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో 29 నుంచి యాత్ర ప్రారంభం**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లాలో గంజాయి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జనవరి 29వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహించనున్నారు. బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి గంజాయి వ్యతిరేక సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్, జిల్లా అధ్యక్షులు తరిమెల గిరి మాట్లాడుతూ.. ప్రస్తుతం అనంతపురం జిల్లాలో విద్యార్థులను గంజాయి పొట్టి పిడుస్తుందన్నారు. అభం శుభం తెలియని చిన్నారులను గంజాయి ముఠా వారి వ్యాపార సామ్రాజ్య విస్తరణ కోసం లక్ష్యంగా చేసుకుంటున్నారని మండిపడ్డారు. అలాగే నగరంలో పెద్ద ఎత్తున గంజాయి మాఫియా విద్యా సంస్థల లక్ష్యంగా గంజాయి విక్రయాలు సాగిస్తున్నాయన్నారు. చాక్లెట్ల రూపంలోనూ, సిగరెట్ల రూపంలో విద్యార్థులకు అలవాటు చేసి తరువాత వారు సొమ్ము చేసుకుంటున్నారనీ అన్నారు. అయితే గంజాయి రూపుమాపల్సిన అవసరం స్వచ్ఛంద సంస్థల మీద ఉందన్నారు. గంజాయి నిర్మూలించాలని లక్ష్యంగా ఎస్ఎఫ్ఐ మరియు డివైఎఫ్ఐ సంఘాలు ఉద్యమిస్తున్నాయని ఈ మహాకార్యానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కోరుతున్నామన్నారు. ఈ మహా ఉద్దేశంతో ఈనెల 29వ తేదీ నుండి అనంతపురం జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్రలు జరుగుతాయన్నారు. ఈ సైకిల్ యాత్రలో ప్రముఖులు మేధావులు పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, మహేష్, సాయి, ఓము, వంశి తదితరులు పాల్గొన్నారు.

### పట్టాభిరామ ఆలయంలో

## ధ్వజరోహణ...

**భారీగా తరలివచ్చిన పట్టణ ప్రజలు...**

**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని కోటవీధిలో పట్టాభి రామస్వామి ఆలయంలో







కమిటీ చైర్మన్ అవినాష్ చౌదరి ఆధ్వర్యంలో మూడవరోజు ధ్వజోరోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృప కటాక్షులకు పాత్రులయ్యారు. ఆలయంలో ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో భక్తిశ్రద్ధలతో స్వామివారి పాటలు, నృత్యాలు, రామస్వామి యొక్క కీర్తనలు కార్యక్రమాలను ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

### కాంగ్రెస్ పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వీడి

## తెలుగుదేశం పార్టీలో చేరిక

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం చిగతూర్పి గ్రామం నుంచి దళిత కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరియు కాంగ్రెస్ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీ లోకీ చేరిక మడకశిర శాసనసభ్యులు టిటిడి మెంబర్ ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి మండల సింగల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప మండల్ కన్వీనర్ లక్ష్మీ



నరసప్ప వీరి సమీక్షంలో పసుపు కండువా కప్పి పార్టీలోకి సాగరంగా ఆహ్వానించారు వీరు తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమం మరియు పార్టీ చేరిక తో దళిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ ద్వారా అభివృద్ధి సాధిస్తామని నమ్మకంతో మేమందరం కలిసికట్టుగా పార్టీలో చేరాము చిగతూర్పి దళితు కుటుంబ సభ్యులు డి తిప్పేస్వామి టి రంగధామప్ప టి శివన్న డి గుట్టే రంగప్ప లక్ష్మీ నరసప్పసి తిప్పేస్వామి బడరంగప్ప కుమారుడు ఈరన్న డ్రైవర్ నరసింహమూర్తి వాటర్ మాన్ శ్రీరంగ బి రంగనాథ్ ఈరలకప్ప పార్టీలో చేరి వీరందరూ పార్టీకి తెలుగుదేశం చేస్తున్న అభివృద్ధి చూసి ఆకర్షితులై పార్టీలో చేరాము వారి విన్నపాన్ని తెలిపారు.

## ఆటో బోల్తా, వ్యక్తి మృతి

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి చెందాడు. రూరల్ పోలీసుల వివరాల మేరకు బుధవారం యాడికి మండలశీ గుడిపాడు గ్రామం నుండి తాడిపత్రి కి వస్తున్న ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గుడిపాడు గ్రామానికి చెందిన అంకల్ (50) తీవ్ర గాయాలు ఇవ్వడంతో తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. వైద్యుల పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. అంకల్ బేల్దారి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. భార్య మంజుల లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. అలాగే ఆటోలో ఉన్న మరో వ్యక్తి వెంకటేష్ కు స్వల్ప గాయాలైనట్లు తెలిపారు.

## బీసీ హాస్టల్ విద్యార్థి ఆత్మహత్యయత్నం!

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న నగరంలోని ఓ బీసీ బాలుర కళాశాల హాస్టల్ విద్యార్థి బుధవారం సాయంత్రం పురుగు మందు తాగి ఆత్మహత్య ప్రయత్నంకు ప్రయత్నించినట్లు సమాచారం. సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలిచ్చి చికిత్స చికిత్స నిమిత్తం తరలించినట్లు విశ్వసనీయ సమాచారం. సంబంధిత వార్డెను, డివిజనల్ అధికారికి విద్యార్థి విషయం అడిగేందుకు ఫోన్ చేయగా వారు స్పందించలేదు.

### 30, 31న పివికెకె ఐటి డిప్లొమా కళాశాలలో..

## జిల్లా స్థాయి రెండు రోజుల సైన్స్ ఎగ్జిబిషన్ స్వాధ్యాయ- 2026

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని స్థానిక రుద్రంపేట వద్ద గల పివికెకె ఐటి డిప్లొమా కళాశాలలో "స్వాధ్యాయ- 2026 పేరిట రెండు రోజులు జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ను జనవరి 30,31 తేదీలలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.ఎస్.ఎస్. వైభవ్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అనంతపురం ఆర్. డి.టి మహిళా సాధికారిక డైరెక్టర్ శ్రీ మతి విశాల ఫెర్రర్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. 9వ, 10వ తరగతులు, పాలిటెక్నిక్ విద్యార్థుల్లోని ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ సైన్స్ ఎగ్జిబిషన్ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాధ్యాయ కార్యక్రమాన్ని వరుసగా ఎనిమిదివ సంవత్సరం నిర్వహిస్తున్నామని, ఈ రెండు రోజుల ఎగ్జిబిషన్లో భవిష్యత్తు సాంకేతికతను దృష్టిలో పెట్టుకొని సుమారు 179 వినూత్న నమూనాలను ప్రదర్శించనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ను మెరుగుపరచేందుకు గత ఎనిమిది సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే దృక్పథంతో ఈ సంవత్సరం కూడా స్వాధ్యాయ 2026 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని 9వ, 10వ తరగతులు మరియు పాలిటెక్నిక్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం నిమిత్తం విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇతర వివరాలకు 888621123, 8886621126, 9848471460 నంబర్లను సంప్రదించాలన్నారు.



# అనంతపురం జిల్లాలో భారీగా రోడ్డు భద్రతా కార్యక్రమాలు

### రూరల్ సీఐ శేఖర్ ఎస్సై రాంబాబు ఆధ్వర్యంలోప్రత్యేక కార్యక్రమాలు

### ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేలా విస్తృత అవగాహన!!




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లావ్యాప్తంగా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలనే ఉద్దేశంతో పోలీసులు, ఇతర ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలిసి ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో రూరల్ పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో అవగాహన శిబిరాలు నిర్వహించారు. రోడ్డు భద్రత నిబంధనలను ప్రజలకు వివరించి, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా స్కూళ్లు, కళాశాలల విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, ప్రజలకు రోడ్డు భద్రతపై సూచనలు అందించారు. ముఖ్యమైన జంక్షన్లు, పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, బస్సు నిలయాల వద్ద పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో టామ్?టామ్ ప్రకటనల ద్వారా రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రజలను చైతన్యపరిచారు. రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘించిన వారిని గుర్తించి ప్రత్యేక అవగాహన శిబిరాలకు తీసుకెళ్లి నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. పోలీస్ అధికారులు, ట్రామా వైద్యులు, డ్రైవింగ్ శిక్షణ నిపుణులు కలిసి రోడ్డు ప్రమాదాలను ఎలా నివారించాలి, ప్రమాదం జరిగిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. హెల్మెట్ నాణ్యత, సీటు బెల్ట్ వినియోగం, వాహనాల మధ్య సురక్షిత దూరం వంటి అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని తక్షణం సమీప ఆసుపత్రికి తరలించాల్సిన గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను వివరించారు. నడిచే ప్రయాణికులు, సైకిల్ వాడేవారు, పాదచారులు వంటి అత్యంత సున్నిత వర్గాల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలను చైతన్యపరిచారు. చివరిగా ప్రజలందరూ రోడ్డు భద్రత నిబంధనలను కచ్చితంగా పాటించి, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకునేలా బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## అనంతపురం గవర్నమెంట్ హాస్పిటల్ మిస్సింగ్ అయిన చిన్నారి ఆచూకీ లభ్యం

**అనంతపురం, మేజర్ న్యూస్ జనవరి 28:** చిన్నారి తల్లిదండ్రులకు నలుగురు సంతానం... పోషించే శక్తి లేదని 4 వ సంతానం అయిన ప్రస్తుత చిన్నారిని తల్లిదండ్రులే వాళ్లకు తెలిసిన వాళ్ళకు పోషణ నిమిత్తం ఇచ్చినారు అని పోలీసులు విచారణలో తేలింది. చిన్నారిని అప్పగించే పనిలో ఉన్న అనంతపురం 2 టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మరియు సిబ్బంది, హాస్పిటల్ ఔట్ పోస్ట్ సిబ్బంది.